ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 07, నవంబర్ 2023 16 పేజీలు

# జిల్లాలో 35 వేల దొంగ ఓట్లు తొలగించాలి



9వ పేజీలో...

-ఇంటినెంబరు లేకుండా ఓట్ల నమోదు
-అధికార పార్టీతో అధికారులు కుమ్మక్కు
-కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
-ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల



2వ పేజీలో...

## నేడు హైవే నిర్వాసితుల..

# మూకుమ్మడి నామినేషన్లు

- సర్వేను అడ్డుకున్నా దక్కని ఫలితం
- ఇండ్ల స్థలాలు, పంట పొలాల బాధితుల ఆవేదన
- తమ వాదన బలంగా వినిపించేందుకు నిర్ణయం
- రఘునాథపాలెం కేంద్రంగా అఖిలపక్షం

రఘునాథపాలెం, ప్రభాతవార్త

జాతీయ రహదారి నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ హైవే భూ నిర్వాసితులు నేడు మూకుమ్మడిగా నామినేషన్లు వేయడానికి సిద్ధమయ్యారు. గత కొంత కాలంగా సర్వేను అడ్డుకుం టున్న రైతులు ఫలితం లేకపోవడంతో విసుగు చెంది ఈ నిర్ణయానికి వచ్చారు. సోమవారం రఘునాథపాలెం కేంద్రంగా సమాశమైన రైతు సంఘం అఖిలపక్షం నేతలు మూకుమ్మడి నామినేషన్‌లు వేయాలని తీర్మానించారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు



సత్తుపల్లి : మట్టా రాగమయి



ఇల్లందు : కోరం కనకయ్య



వైరా : రాందాస్ నాయక్



అశ్వారావుపేట : జారె ఆదినారాయణ

ప్రభాతవార్త, ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎట్టకేలకు అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో పది స్థానాలకు గాను మొదటి జాబితాలో ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం సోమవారం రాత్రి మిగిలిన స్థానాల్లో కూడా అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇల్లందు నుండి కోరం కనకయ్యకు చోటు కల్పించిన అధిష్టానం సత్తుపల్లిలో మట్టా రాగమయి, వైరాలో బాణోత్ రాందాస్ నాయక్, అశ్వారావుపేటలో జారె ఆదినారాయణలకు అవకాశం కల్పించింది. పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని మాత్రం సీపీఐకి కేటాయించింది. ముఖ్యంగా సత్తుపల్లి, వైరా అభ్యర్థుల విషయంలో తన అనుచరులకు టిక్కెట్లు దక్కేలా ఆ పార్టీ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించినట్లు కనిపించడం లేదు. సత్తుపల్లి నుండి సుధాకర్, వైరా నుండి విజయాబాయిలకు టిక్కెట్లు లభిస్తాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సోమవారం రాత్రి విడుదలైన అభ్యర్థుల జాబితా పొంగులేటి వర్గీయులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఆది నుండీ సర్వేల ఆధారంగానే సీట్లు కేటాయిస్తామని చెబుతూ వచ్చిన అధిష్టానం అందుకు తగ్గట్లుగానే సత్తుపల్లి నుండి మట్టా రాగమయి, వైరా నుండి రాందాస్ నాయక్ పేర్లను ప్రకటించింది.

2వ పేజీలో...

## ఎన్నికల్లో గెలవాల్సింది..

# దొరలు కాదు.. ప్రజలు



2వ పేజీలో...

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

- తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ పీపుల్స్ గవర్నమెంట్ తీసుకువస్తుంది
- అవినీతిలో ఆకాశానికి ఎదిగిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- సంక్షేమ పథకాలు అందడం లేదు
- ప్రజల సంపద దోపిడీ కాకుండా కాంగ్రెస్ కాపలా

## సబ్సిడీ కనికట్టు

# సర్దుబాట్ల గుట్టురట్టు ?



2వ పేజీలో...

- పెద్దోళ్ళ కోసం పేదోడు బలి
- ఎస్‌సి-ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్ళింపు
- ఆరుగాలం శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బందిపై అనవసర నిందలు
- రూ.కోట్ల బుక్ ఎడ్జస్ట్‌మెంట్లు

# ఎన్నికల్లో గెలవాల్సింది.. దొరలు కాదు...ప్రజలు

ఎర్రుపాలెం, నవంబర్ 6, ప్రభాతవార్త : అవినీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకాశానికి ఎదిగిపోయిందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజల సంపదను దోపిడీ చేసిన అత్యంత అవినీతి పరులు బీఆర్ఎస్ పాలకులని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, మూలుగుమడు, సకినవీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, పెగళ్ళపాడు, ఎర్రుపాలెం, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ, తెల్లపాలెం గ్రామాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంపదను బీఆర్ఎస్ దోపిడీ చేసినందు వల్లే పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో గెలవాల్సింది దొరలు కాదని... గెలవాల్సింది ప్రజలన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ పీపుల్స్ గవర్నమెంట్ తీసుకువస్తుందన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు బంధు చేస్తామని భయపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితి తెలంగాణాలో లేదని తెలిపారు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్ర సంపద ప్రజలందరికి పంచాలన్నదే రాహుల్ గాంధీ ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు. ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అందరి ప్రభుత్వంగా ఉంటుందని, సంపదను ప్రజలందరికీ పంచుతుందన్నారు. దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటుపడుతుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాబడి, బడ్జెట్స్ ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. 6గ్యారంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉంది. 6గ్యారంటీల అమలుకు పాలకులు ఆర్థిక దోపిడీని ఆరికడితే చాలు వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అవినీతి దోపిడికి తావులేదు. చిత్తశుద్ధితో 6గ్యారంటీలను 100రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, ఉద్యోగాలు, ఇవ్వలేదన్నారు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడి ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే 9రకాల నిత్యావసర సరుకులకు మంగళం పాడిందని దుయ్యబట్టారు. అమ్మ హస్తం పథకం ఆటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో మహిళలు బుద్ది చెప్పాలని కోరారు. మహిళలు పెళ్ళీడు వచ్చే నాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రూ. 2లక్షల 16వేలు బంగారు తల్లి పథకాన్ని చంపేసి బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం తెచ్చి రూ. లక్ష మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యామన్నారు. కాంగ్రెస్ ప్రకటించి 6గ్యారంటీల హామీలను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అమలు చేస్తామని చెప్పారు. 6గ్యారంటి అమలులో ఏలాంటి పక్షపాతం ఇండదు. కాంగ్రెస్‌కి కుంచిత మనస్తత్వం లేదు. అన్ని పార్టీల వారికి ఇస్తాం... కాంగ్రెస్ అందరి ప్రభుత్వంగా ఉంటుందన్నారు.

# సబ్సిడీ కనికట్టు-సర్దుబాట్ల గుట్టురట్టు ?

అశ్వారావుపేట-ప్రభాతవార్త

మనల్ని మనం పాలించుకునేందుకు తెల్లోడితో పోరాడి తెచ్చుకున్న స్వతంత్ర భారతంలో.,ఎక్కువ సందర్భాల్లో పేదోడు దగా పడుతూనే ఉన్నాడు. బడుగు జీవికోసం ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమాలు రూపొందించి అమలు చేస్తున్నా.,కడాన అవి లబ్దిదారుకు చేరడానికి మార్గ మధ్యంలో అవరోధాలెన్నో. ఆ బాపతులోనే "ఎస్‌సి-ఎస్‌టి సబ్‌ప్లాన్" కింద అభాగ్యుల విద్యుత్ వినియోగానికి ఉద్దేశించిన రూ.కోట్ల సబ్సిడీ దారి మళ్ళుతున్నట్లు బయట పడింది. ఇది చాలా ప్రధానమైన అంశం. ఎందుకంటే.,అనేక కారణాల చేత అనేకరకాల పలుకుబడి గల వ్యక్తులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో.,గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ పేదలకోసం విడుదలయ్యే డబ్బుని.,ఎన్‌పిడిసిఎల్ వాళ్ళే తాత్కాలికంగా మరోదానికి అడ్డుపెడుతున్నట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. అడ్డుపెడితే పెట్టారు గాక.,ఏదోరోజున పేదల ప్రయోజనాన్ని కూడా సమకూర్చాలి కదా. అదేం లేదని ప్రాథమికంగా అవగతమవుతున్న ఆసక్తికర అంశం. బలహీనుడినుంచి నెలనెలా క్రమం తప్పకుండా.,బిల్లులు కట్టించుకుంటూనే ఉన్నారు. కొందరు పెద్దమనుషులు వేలకు వేలు బకాయిపెట్టినా..,"సర్వీస్ కత్తిరించి పారేయక" ఎందుకనో విద్యుత్ శాఖ మొహమాట పడుతున్న మాట యదార్థం. రాజకీయ ప్రముఖులు.,కొన్ని ప్రభుత్వ శాఖల క్వార్టర్స్, కార్యాలయాలు ఇలాటి బకాయిలు లక్షల్లో పేరుకుపోతున్నట్లు తెలుస్తున్నది. దీనికి సంబంధించిన పూర్వాపరాలిలా ఉన్నాయి.

### సబ్సిడీలిచ్చి ప్రయోజనమేమి ?

నెలకు 100 యూనిట్ల లోపు కరెంట్ కాల్చుకునే ఎస్‌సి-ఎస్‌టి కుటుంబాలకు సర్కార్ ఓ ప్రయోజనాన్ని అందించిన విషయం తెలిసిందే. వాళ్ళకి ఉచితమని ప్రకటించారు. అదే విధంగా ఆమేరకు ఓరోజు వెనకో ముందో ఆ సబ్సిడీ నిధులు విడుదల అవుతున్నాయి కూడా. ఐతే విద్యుత్ సిబ్బందికి సబ్‌డివిజన్ల వారీగా రెవెన్యూ టార్గెట్లు ఉంటాయనేది కూడా ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ క్రమంలో బాధ్యతగల పౌరులు కొందరు సకాలంలో తమ వినియోగపు తాలూకు డబ్బు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో.,మరోదారి లేని పరిస్థితుల్లో ఈ ఉపప్రణాళిక సబ్సిడీ నిధులను అడ్డుపెట్టి కథ నడుపుతున్నట్లు తెలుస్తున్నది. పేదోడు మాత్రం యదావిధిగా బిల్లు కట్టక తప్పడంలేదు. గడచిన నాలుగేళ్ళ కాలంలో ఎవరికి సబ్సిడీ అందిందో తెలియడంలేదనే విమర్శలున్నాయి. ఈ లబ్దికి అర్హులైనవారందరికీ ఆధార్ కార్డులు-కులధృవీకరణ పత్రాల ఆన్‌లైన్ ప్రక్రియ పేరుకి కొనసాగించడమే గానీ, లబ్దిమాత్రం అందడంలేదంటున్నారు అనేకమంది వినియోగదారులు. మరి ఒకపద్దు నుంచి మరో పద్దుకి నిధుల బదలాయింపు ఎలా సాధ్యమవుతున్నదో.,ఏవిధమైన సాంకేతిక అవరోధాలు లేకుండా ఆ ప్రక్రియను ఎలా కొనసాగిస్తున్నారో తెలియడ లేదు. తాత్కాలిక సర్దుబాటు ఫర్వాలేదు కానీ.,అసలు మొత్తంగానే ఈ స్కీం నీరుగారిపోతున్నదనే అపప్రదని ట్రాన్స్‌కో మోయాల్సిన పరిస్థితి వచ్చింది. పగలూ రాత్రీ తేడా లేకుండా ఎనలేని సేవలందిస్తున్న విద్యుత్ శాఖ వారికి ఇలాంటి అడ్జస్ట్‌మెంట్లు కాస్త తలనొప్పిగానే ఉన్నాయంటున్నారు. భారీ తుఫాను సమయాల్లో అర్ధరాత్రిళ్ళుకూడా కష్టపడుతూ విద్యుత్ అంతరాయాలను సరిదిద్ది ప్రజలకు నిజమైన సేవలందిస్తున్న ఈ శాఖ పట్ల సమాజమంతా కృతజ్ఞతతోనే ఉంటున్నది. అందులో మరో వాదానికి తావులేదు కానీ, మరి ఇలాంటి సందర్భాల్లో పేదల ప్రయోజనాలకు బంగం కలుగుతున్నప్పుడు మాకు కూడా దీన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ఉన్నందుకే ఈ వార్తను అందిస్తున్నాం.

### సర్దుబాట్లు ఏమీలేవు : జెఆర్ఓ చౌదరి

దీనిపై అశ్వారావుపేట ట్రాన్స్‌కో జూనియర్ రెవెన్యూ ఆఫీసర్ చౌదరితో మాట్లాడినప్పుడు ఆయన ఏమంటారంటే.,ప్రతీ లబ్దిదారుడి నెలవారీ విద్యుత్ బిల్లుల్లో మా సాఫ్ట్‌వేర్ ప్రకారం సబ్సిడీ వివరాలను పొందుపరుస్తామన్నారు. ఆయా బిల్లులు చూసుకుంటే ఇందులో కన్ఫ్యూజన్ ఏమీ ఉండదని, సబ్‌ప్లాన్ నిధులను మరో అవసరానికి దారి మళ్ళించారనడంలో వాస్తవం లేదని ఖండించారు. కావాలంటే ఒకటిరెండు ఉదాహరణలను (విద్యుత్ బిల్లులకు సంబంధించి) కూడా అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇదే నిజమైతే పేదోడివద్ద నెలనెలా బిల్లులు ఎలా వసూలు చేస్తున్నారో ఖచ్చితంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ట్రాన్స్‌కోకు ఉన్నది.

## సీసీఐ పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:

సుజాతనగర్ మండలంలోని దేగలమడుగులో ఉన్న మంజీత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం ప్రారంభించారు. మార్కెటింగ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీసీఐ అధికారి కిరణ్‌కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. పత్తిలో తేమశాతం తక్కువగా ఉంటే మంచి గిట్టుబాటు ధర లభిస్తుందని, ఈ ఏడాది సీసీఐ పత్తి క్వింటాకు రూ.7020గా నిర్ణయించిందని అన్నారు. పత్తిలో 9 శాతం తేమ ఉంటే రూ.6949.80, 10 శాతం తేమ ఉంటే రూ.6879.60, 11 శాతం ఉంటే రూ.6809.40, 12శాతం ఉంటే రూ.6739.20గా నిర్ణయించడం జరిగిందని అన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉండటం ఇవల్ల పత్తి రంగు మారి పత్తిలోని పోగుల నాణ్యత, పత్తిలోని గింజల నాణ్యత కూడా పడిపోతుందని, పత్తి రేటు కూడా తగ్గుతుందని, పూర్తిగా ఆరిన పత్తిని మార్కెట్‌కు అమ్మకానికి తీసుకొని రావాలని సూచించారు.



## నేడు హైవే నిర్వాసితుల మూకుమ్మడి నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి జాతీయ రహదారి నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మంగళవారం మూకుమ్మడిగా వెళ్ళి నామినేషన్లు వేయనున్నారు. నాగపూర్, అమరావతి జాతీయ రహదారి మండలంలోని వివిధ గ్రామాలను కలుపుతూ కొత్త కలెక్టరేట్ కు ఖమ్మం నగరానికి మధ్యగా వెళ్ళడంతో నిర్వాసితులు అభ్యంతరాలు చెపుతున్నారు. ఇటీవల కాలంలో పలుమార్లు సర్వే చేస్తున్న ప్రాంతాలకు వెళ్ళి నిలుపుదల చేయడానికి వెళ్లిన క్రమంలో పోలీస్ బందోబస్తుతో అధికారులు సర్వేను పూర్తి చేశారు. గత్యంతరం లేని పరిస్థితులలో తమ వాదన బలంగా వినిపించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## ఖమ్మం నగరం అన్ని రంగాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది

### -ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాం

### -బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరం వీడీఓస్ కాలనీలోని వేదిక ఫంక్షన్ హాల్ నందు రీసోనెన్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరం అన్ని రంగాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలు ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. విద్యా, వైద్యం తదితర కారణాలతో చుట్టూ పక్కల మండలాలు, పక్క జిల్లాల నుండి కూడా ఖమ్మంకు వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని, అందుకు కారణంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ జరిగిన అభివృద్ధే కారణం అన్నారు. ముఖ్యంగా ఇక్కడ ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విద్యా, వైద్యం అద్భుతంగా అందుతుందని, ప్రజలకు కావాల్సిన ప్రాథమిక అవసరం ఇదే అని అన్నారు. ప్రైవేట్ విద్యా వ్యవస్థలు అనేకం ఇటీవలే కాలంలో రావడం ద్వారా ఉద్యోగాలు పెరిగి, ఇక్కడ స్థిర నివాసం ఉంటున్నారని అన్నారు. ఇంత అభివృద్ధి చేయడానికి సహకరించిన బీఆర్ఎస్ ప్రభుత్వంకు మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మన అభివృద్ధి ఆగకుడదు అంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మేళనంలో డైరెక్టర్లు ఆర్.నీలిమ నాగేంద్ర కుమార్, శ్రీధర్, నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, గొల్లపూడి రాంప్రసాద్, రాం చందర్, అమరగాని వెంకన్న, బత్తుల మురళీ, సంధ్య రాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

### -పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గత పది ఏండ్ల కాలంగా విద్యార్థులను, నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిన అవినీతి, నియంతృత్వ బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీ పార్టీలను నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓడించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం పిడిఎస్‌యు జిల్లా కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు సతీష్, దీపిక సహాయ కార్యదర్శులు నవీన్, కిరణ్, జిల్లా నాయకులు సతీష్, వినయ్, కార్తీక్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో తెలంగాణ ఉద్యమకారుల ప్రచారం



ఖమ్మం, నవంబర్6, ప్రభాతవార్త

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావుకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టులో ఆవరణలో పలువురు న్యాయవాదులను కలిసి ప్రచారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర చైర్మన్డాక్టర్ కె.వి.కృష్ణారావు బృందానికి ప్రముఖ న్యాయవాది ఇమ్మడి లక్ష్మినారాయణ స్వాగతం పలికారు. అనంతరం పలువురు న్యాయ వాదులను కలిసి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై మాట్లాడారు. వాటి అమలు సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిపారు. ఆరు గ్యా రంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి పెద్దగా ఇబ్బందులు ఎదురుకాక పోవచ్చునన్న అభిప్రాయానికి వచ్చారు. అవినీతి, అక్రమాలు, ప్రాజెక్టుల్లో అధిక మొత్తం అంచనా లను పెంచటం, కమిషన్ల రూపంలో లంచం తీసుకోవడం, దుబార ఖర్చులు భారీగా తగ్గించుకుంటే ప్రజలపై పెద్దగా భారం పడకుండా గ్యారంటీ పథకాలను అమలు చేయడానికి ఇబ్బం దులు ఉండవన్నారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో న్యాయవాదులు, వైద్యులు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఒక్కొక్క సందర్భంగా కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించి ప్రతిస్పందన తెలియచేయాలన్నప్పుడు జన సమీకరణకు, వనరుల సమీకరణకు పడిన ఇబ్బందులను ఆ ఇరువురు గుర్తు చేసుకున్నారు. వంటా వార్పు, సడక్ బంద్, ఆర్టీసి కార్మికుల సమ్మె. ఉద్యోగుల సమ్మెల సమయంలో వివిధ ర్గాలను ఆదుకోవడానికి ఆర్థిక వనరుల సమీకరణ కోసం ఒకవైపు, కార్యాచరణలు విజయవంతానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై పడిన మానసిక ఒత్తిడిని వారు గుర్తు చేసుకున్నారు. తల్లాడ ప్రాంతంలో ఇమ్మడి లక్ష్మినా రాయణ తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించారు. ఎన్నో ఇబ్బందులను ఇష్టపడి ఎదుర్కొని తెలంగాణ సాధించినా ఆశించిన మేర అభివృద్ధి జరగలేదన్న అభిప్రాయపడ్డారు. అలాగే ఉద్యమ కారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించిం దన్నారు. అ సమయంలో ఉద్యమకారులకు తగిన గౌరవం ఇచ్చే విధంగా 250 గజాల ఇంటి స్థలం, నామినేటెడ్ పదవుల్లో 25 శాతం ఉద్యమకారులతో భర్తీ చేయడం వంటి హామీలతో తెలంగాణా ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని డాక్టర్ కృష్ణారావు న్యాయవాదులకు వివరించారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు ఓటు వేసి విజయానికి సహకరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.కె తోపాటు న్యాయవాదులు చార్లెస్, వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బవ్వాల పద్మాచారి, షేక్ మస్తాన్, భట్టు రాజేందర్, దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభాకర్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 60లీటర్ల మద్యం సీసాలు పట్టివేత

### ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది స్వాధీనం



కారేపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త :

కారేపల్లి గ్రామానికి చెందిన మద్యం దుకాణాల ద్వారా రైట్స్ కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి రూ. 60వేలు విలువ చేసే మద్యం సీసాలను సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది పట్టుకున్నారు. పట్టుకున్న మద్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన మో7టుపల్లి నాగమణి, సీతారాంపురంకు చెందిన సుడిగాలి విష్ణుమూర్తి, ఏన్కూరు మండలం రాయిమాదారానికి చెందిన ఇమ్మడి కృష్ణలు కారేపల్లిలోని వివిధ దుకాణాల ద్వారా 60లీటర్ల మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న క్రమంలో గిద్ద వారిగూడెం గ్రామ సమీపంలో ఆ ముగ్గురు వ్యక్తుల్ని పట్టుకొని కేసు నమోదు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్కు చెందిన ఎస్సీ కార్పొరేషన్ ఏడి కర్లపూడి నవీన్బాబు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, పీసీలు సర్దార్సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా: నామ, మదన్లాల్

### కొణిజర్లలో కారు ప్రచార జోరు

#### ఎంపి నామ, మదన్లాల్ విస్తృత ప్రచారం

కొణిజర్ల,నవంబర్06,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్లాల్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఎంపి నామా నాగేశ్వరరావు, మదన్లాల్ కొణిజర్ల మండల పరిధిలోని సోమవారం నిర్వహించిన ప్రచారంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో



బానోతు మదన్లాల్ రాజ్యతండా గ్రామం నుండి తనికెళ్ల గ్రామం వరకు ఎన్నికల ప్రచారం



నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో ప్రజలు మదన్లాల్కు ఎంపి నామా నాగేశ్వరరావు అడుగడుగునా పువ్వులు జల్లుతూ, నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపి నామా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కనబడుతున్నాయని, దానిలో భాగంగానే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని వైరా నియోజకవర్గమైన కొణిజర్ల మండలానికి తీసుకొచ్చారని, మదన్లాల్ను మరోసారి ఆశీర్వదించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో మా అభివృద్ధి సాధ్యమని, ప్రజా ఆశీర్వాదంతో మళ్ళీ సిఎం అవుతారని, నన్ను కూడా కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీగో గెలిపించాలని, నియోజకవర్గాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్ది మీ ఋణం తీర్చుకుంటానని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వై.చిరంజీవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు,



సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, ఏలూరి శ్రీనివాసరావు, చల్లా మోహన్రావు, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండలంలో మదన్లాల్ ఎన్నికల ప్రచారం

వైరా,నవంబర్06,ప్రభాతవార్త:

వైరా మండలంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో ఉదయం 8గంటలకు గండగలపాడు, ఉదయం 9గంటలకు లక్ష్మీపురం, 10గంటలకు ముసలిమడుగు, 11 గంటలకు కొండకొడిమ గ్రామాల్లో, మధ్యాహ్నం 12గంటలకు, ఖానాపురం గ్రామం అనంతరం గోవిందాపురం లో పర్యటన ఉంటుందని బాణాల వెంకటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు గన్నవరం గ్రామంలో దావాపురం, గరికపాడు గంటలకు లింగన్నపాలెం గ్రామాల్లో జరిగే మదన్లాల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేరాలు-దారుణాలు

### నేడు పాలేరు నియోజకవర్గ సిపిఐ సమావేశం

ఖమ్మం రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త



సిపిఐ పాలేరు నియోజకవర్గ ముఖ్యుల సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్లో జరుగుతుందని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి పార్టీ, ప్రజా సంఘాల బాధ్యులు, ముఖ్యులు పాల్గొనవలసిందిగా కోరారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా హాజరవుతున్నారని తెలిపారు.

### అభ్యాసన ప్రక్రియపై సూచనలు

కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండల విద్యాశాఖా ధికారి. సి.వెంకటేశ్వరరావు టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శిం చారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు అభ్యాసన ప్రక్రియపై పలు సూచనలు చేశారు.పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అదే విధంగా పాఠశాలలో రికార్డుల నిర్వహణ, రిజిస్టర్లను సైతం పరిశీలిం చారు.విద్యార్థిని, విద్యార్థుల ఏకరూప దుస్తులను చూసి ఆనందంను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు రాజానాయక్, సహోపాధ్యాయులు సపవట్ కిషన్నాయక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో గుర్తింపు రావాలంటే విద్య ద్వారానే సాధ్యం



తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరికి గుర్తింపు రావాలంటే విద్య ద్వారానే వస్తుందని ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ రాజా చంద్ర ఎం.రాజు, కెవిఎల్బి శాస్త్రి అన్నారు.నారాయణపురం గ్రామంలో ఆదూరి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ఫూర్తి సేవా సదన్ వయోజన విద్యా కేంద్రాన్ని ప్రారంభిం చిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకోవాలని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా అభివృద్ధి చెందుతూ సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నైతిక విలువలను కాపాడుకొనుటకు ప్రజలను చైతన్యం చేయటానికి ఈ రాత్రి బడి కార్యక్రమాలు ఉపయోగపడు తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యా కేంద్రాలను నడిపిస్తున్న ఉపాధ్యాయులకు పలకలు, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోఆర్డినేటర్ ఆదూరి నారాయణ, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

### కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారు

రామన్నపేట, నవంబరు6 ప్రభాతవార్త

కోమటిరెడ్డి బ్రదర్స్ అక్రమ సంపాదనతో రాజకీయ నాయకులను సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు చేస్తూ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఒక దళిత ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టాలని టికెట్లు ఇప్పిస్తా మని నాయకుల దగ్గర కోట్లాది రూపాయలు దండుకొని ఆ డబ్బుతో నకిరేక ల్ నియోజకవర్గంలో కొంత మంది నాయకులకు ప్యాకేజిలతో కొనుగోలు చేసి ఇబ్బంది పెట్టాలని చూడడం జరుగుతుంది ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నకిరేకల్ నియోజకవర్గంలో గులాబి జెండా ఎగురడం ఖాయం లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం పక్కా అని దీనిని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన జ్యోతిబలరాం, నంద్యాల బిక్షం రెడ్డి, కంభంపాటి శ్రీనివాస్, పోచబోయిన మల్లేశం, పోతరాజు సాయి,జాడ సంతోష్, అవణం రాము తదితరులు పాల్గొన్నారు.




# చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత అవసరం

## -భద్రాచలం అభివృద్ధికి సీపీయం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉందని అందుకు భద్రాచలం నియోజకవర్గ సీపీయం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్యను వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో సీపీయం పార్టీ మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం సోమవారం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీ ముద్దుబిడ్డలైన కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల వారసుడిగా కారం పుల్లయ్య ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల్లో పాల్గొని పేద ప్రజల పక్షాన



నిలబడి ప్రజా ఉద్యమాలు చేశారని, అటువంటి యువకుడు కారం పుల్లయ్యను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. చట్ట సభల్లో పేద ప్రజల సమస్యలను ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యల పరిష్కారానికి కృషి చేసే సీపీయం పార్టీని గెలిపించాలని, అందుకు కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో సీపీయం పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ నాయకులు యలమంచి రవికుమార్, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్‌బాబు, ఎం.డీ.భేగ్, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, కోరం వీరభద్రం, టీ.తిరుపతి రావు, పూనెం దుర్గ, మిడియం జయ, మణి రాజేష్, బైరెడ్డి సతీష్, ఎస్కే హుస్సేన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం కొత్తదంతెనం, పెద్దనల్లబెల్లి, దుమ్ముగూడెం, తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, తునికి కామేశ్వరరావు, మడకం రామారావు, సోడి తిరుపతిరావు, తెల్లం రామకృష్ణ, మట్టా వెంకటేశ్వరరావు, దోమల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా అభ్యర్థి కుంజా ధర్మారావును గెలిపించండి

### -నామినేషన్ ఆహ్వాన కరపత్రాలు పంపిణీ చేసిన భాజపా నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుంజా ధర్మారావును గెలిపించాలని ఆ పార్టీ దుమ్ముగూడెం మండలం అధ్యక్షుడు తెల్లం శేఖర్, ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 8వ తేదీన భద్రాచలం నియోజకవర్గ భాజపా అభ్యర్థిగా కుంజా ధర్మారావు నామినేషన్ వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని నామినేషన్ ఆహ్వాన కరపత్రాలను ఆ పార్టీ నాయకులు దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం, రాజుపేట, పెద్దకమలాపురం, భీమవరం, కొత్తపల్లి, చెరుపల్లి తదితర గ్రామాలలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. నామినేషన్ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షులు శక్తి కేంద్రాల కమిటీ సభ్యులు, నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ నాయకులు కాక రాంబాబు, తెల్లం చలపతి, కుర్సా రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ములకపాడు గ్రామానికి చెందిన పూనం ఆదయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ములకపాడు మెయిన్‌రోడ్డు వద్ద వెళ్తున్న ఆదయ్యను ద్విచక్రవాహనదారుడు వెనుక నుండి ఢీ కొట్టడంతో ఆదయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆదయ్య కాలు విరిగింది. దీంతో క్షతగాత్రుడిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు స్థానికులు తరలించారు. కాలు విరగడంతో అతనికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించి 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రాకేష్ భౌతిక దేహానికి నివాళులు అర్పించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయితీకి చెందిన అనుముల రాకేష్ మరణించిన విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మృతుడి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితోపాటు పిఏసీసీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఎన్నికల ఇంచార్జ్ అన్వర్ పాషా, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, ఐటిసి టిఆర్ఎస్‌కేవి సాపికొమ్ము శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, బెజ్జంకి కనకాచారి, తుపాకుల రవి. రెడ్డిపోగు రవి, కవులూరి వీరయ్య, రాయల నరేందర్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు. బంధుమిత్రులు తదితరులు నివాళులర్పించారు.

## తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ ప్రచారంలో దూసుకుపోతున్న ప్రకాష్

చర్ల ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు ప్రకాష్ డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా భద్రాచలం నియోజకవర్గ ప్రచారంలో భాగంగా సోమవారం చర్ల మండలానికి చేరుకున్న సందర్భంగా వారికి బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కమిటీ ఘణ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునారావు, చర్ల మండల ఎన్నికల పరిశీలకులు సంద్ర వెంకటేశ్వరావు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## నాటుమందుల తయారీ కేంద్రాలపై దాడులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం సరిహద్దు ప్రాంతం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, రంపచోడవరం పీఓ ఆదేశానుసారం చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలోని జమాల్ ఖాన్ నాటుమందుల తయారీ కేంద్రాన్ని డాక్టర్ పి.పుల్లయ్య, డివై డిఎంహెచ్ఓ చింతూరు, కే.సుబ్బారావు, తహసిల్దార్, చింతూరు వారి తనిఖీ చేశారు. అక్కడ దొరికిన చూర్ణలు, పసరమందు గోలీలు తదితరాలు స్వాధీనం చేసుకొని, వాటిని సీజ్ చేశారు. అదేవిధంగా భద్రాచలం సరిహద్దులో ఉన్న ఎటపాకలో కూడా జమాల్ ఖాన్ మరో కేంద్రాన్ని ఎటపాక తహసిల్దార్ పృద్వి, నెల్లిపాక వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ సందర్శించి అక్కడ దొరికిన మందులు, ఇతరములను స్వాధీన పరుచుకొని వాటిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి కాదు... కోరుకంటి చందర్‌కే షాక్...

**- ఒక్కరొక్కరుగా దూరమవుతున్న చందర్ పర్సనల్ టీం**
**- కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సీనియర్స్**
**- నిన్న పాతపల్లి ఎల్లయ్య... నేడు దీటి బాలరాజు**
**- కాలుమొక్కి గెలిపించిన మిత్రులకు ఇదేనా పారితోషికం అంటున్నారు**
**- ఖాళీ అవుతున్నా కష్ట కాలంలో అండగా నిలిచిన మిత్రులు**
**- గోదావరిఖని ప్రాంతంలో చర్చనీయాంశమైన వైనం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఒకప్పుడు కష్ట కాలంలో అండగా నిలిచి గత ఎన్నికలలో మద్ధతుగా నిలిచిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాత మిత్రులు ఒక్కరొక్కరుగా దూరం అవుతున్నారు. గత ఎన్నికలలో 2018వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు చేతిలో డబ్బు లేదు అయినా పర్వాలేదు మేమున్నామని చందర్‌కు మనో ధైర్యమిచ్చి అండగా నిలిచిన అప్పటి సీనియర్ సహచరులు ఆప్త మిత్రులుగా మారిన ఉద్ధంతాలు నేడు ఎందుకు దూరమవుతున్నాయని గోదావరిఖని ప్రాంతంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చిస్తున్నారు. ఆ రోజు జరిగిన ఎన్నికల సమయంలో అనారోగ్యం పాలైన ఆయన సతీమణి మృతి చెంది నైరాష్యంలో ఉన్న మిత్రునికి అండగా నిలిచారు. ప్రజల వద్దకు వెళ్లి, కార్మికుల కాల్లు మొక్కి చందర్‌కు ఓటు వేసి గెలిపించాలని, మహిళలను, కార్మికులను ప్రాదేయ పడిన మిత్రులు ఈ రోజు వారికి వారే వెళ్లిపోతున్నారా లేక ఎమ్మెల్యేగా తమను అవమానాల పాటు చేస్తే అవమానాలను భరించలేక దూరమవుతున్నారా అని పలువురు ఆరా తీస్తున్నారు. ఆనాడు ఆర్థిక సహాయం తమకు ఉన్నంతలో ఆదుకున్నారు. మృతి చెందిన విజయమ్మ ఆత్మ శాంతించాలని శపథం చేసి కార్మిక వాడలలో విజయమ్మ సంతాప సభలు ఏర్పాటు చేసి మహిళా లోకాన్ని ఐక్యం చేసి కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని కంకణం కట్టుకొని ఎన్నికల ప్రచారం చేసి, ఫలితాన్ని పొందిన చందర్ మమ్మల్ని అనేక రకాలుగా అవమానాల పాలు చేశారని తీవ్రంగా మదన పడుతున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందాక గడిచిన ఐదేళ్ల కాలంలో ఎవ్వరినీ పట్టించుకోకుండా వ్యవహరించారని బాధను వ్యక్తం చేస్తున్నారు. అందుకోసం ప్రముఖులు, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్ మాత్రమే గాకుండా తమకు తోచిన విధంగా వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి ఆర్థిక సహాయం చేసిన వారిని కూడా మరిచిపోయారని కూడా కొందరు ఆరోపించారు. కష్ట కాలంలో ఉన్న వారిని కాకుండా అప్పుడు తనకు అనుకూలంగా లేని వారికి అందలం ఎక్కిస్తున్నారని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. తీవ్రంగా మనస్థాపం చెందిన తాము శనివారం నాడు తన పాత్ర మిత్రులు అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను ఆశ్రయించారు. ఈ ఎన్నికలలో మక్కాన్‌సింగ్‌కు పూర్తి మద్ధతు ఇచ్చి మక్కాన్‌సింగ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్, ప్రభాకర్, క్రిష్ణ స్వామి, కుమార్, ఖాదీర్, టిబిజికెఎస్ యూనియన్ నాయకుడు ఐ.రాజేశం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కలిసి పోరాటం చేద్దామని, పూర్వ వైభవం తీసుకొచ్చి, దోపిడీని అరిగడదామని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శాసన సభ్యుని పనులు ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు బయటకు వచ్చి నన్ను ఆశీర్వదించాలని గెలిపించాలని కోరారు. అలాగే దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, బిసి, ఎస్టీ మైనారిటీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, వారి పాలన నచ్చక ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీలో చేరామని, రామగుండంలో రాజ్‌ఠాకూర్‌ను గెలిపించుకుంటామని అన్నారు.

# అవినీతికి పరాకాష్ట మేడిగడ్డ

**- అవినీతికి, అహంకారానికి తెలంగాణ ప్రజలకు మధ్య పోటీ - 50వేల మెజార్టీ తగ్గితే రాజకీయాల నుండి నిష్క్రమణ**

**- ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త*

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట మేడిగడ్డ అని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆయన సోమవారం సాయంత్రం నేరేడుచర్లలోని ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటి సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో మేడిగడ్డలాంటి అవినీతి ఎక్కడా జరగలేదని, ప్రాజెక్ట్‌లు, డ్యాంలు, బ్యారేజీలు నిర్మిస్తే భూకంపాలు తట్టుకునేవిధంగా, వంద సంవత్సరాలు జీవితకాలం ఉండే విధంగా నిర్మించాలి గానీ ముట్టుకుంటే కూలిపోయే విధంగా నిర్మించరాదని ఆయన ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, నిజాంసాగర్‌లాంటి ప్రాజెక్ట్‌లు దశాబ్దాలు అవుతున్నా చెక్కు చెదరలేదన్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం నీళ్ల నింపకుండానే కూలిపోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, దోపిడికి నిదర్శనమని విమర్శించారు. రానున్న ఎన్నికలు అవినీతికి, అహంకారానికి తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్నాయని పేర్కొన్నారు. 9 సంవత్సరాలుగా దోచుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను నాలుగు సంవత్సరాలుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు బై.బై చెప్పడానికి సిద్ధమయ్యారన్నారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు ఇవ్వవద్దని కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు అబద్దపు ప్రకటనలు చేస్తున్నారని పథకాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక, హిమాచల్ రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, అదేవిధంగా డిసెంబర్ మొదటి వారంలో తెలంగాణలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తు ందన్నారు. ఈ ఎన్నికల్లో తనకు 50వేల మెజార్టీ తక్కువ వస్తే రాజకీయాల నుండి నిష్క్రమిస్తానని అన్నారు. ఈనెల 10న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో నిర్వహించే రోడ్ షోలలో, స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొంటారని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, పాలకీడు మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, కౌన్సిలర్లు బచ్చులకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, చిల్లేపల్లి, బెట్టెతండా సర్పంచ్‌లు కొడిద మనోజ్, మాలోతు మోతీలాల్, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్, పెండెం శ్రీను, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, చప్పిడి నాగిరెడ్డి, పారేపల్లి సత్యనారాయణ, కొణజేటి జ్యోతిబాబు, గజ్జలకోటేశ్వరరావు, పాండునాయక్, చిత్తనూరి సత్యనారాయణ, పాల్వాయి కృష్ణమూర్తి, గుంటూరు శ్రీను, గుడుగుంట్ల సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే..

*పాలకీడు నవంబర్ 6 ప్రభాతవార్త*

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాం గ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారంకాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్ట్‌లు కెసిఆర్‌కు కమీషన్ల కోసమే అని విమర్శించారు. ఒక ఎకరాకు నీళ్లివ్వకుండా కమీషన్ల కోసం మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. కాం గ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టలన్నీ భూకంపాలు కూడా తట్టుకుంటాయన్నారు. 30సంవత్సరాల రాజకీయ జీవితంలో సెంట్ భూమి లేదు.. కానీ మూడు సంవత్సరాలలో సైదిరెడ్డి 300 ఎకరాలు సంపాదించాడని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో తన హయాంలోనే అభివృద్ధి చేశానన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్దాలకోరు అని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని, ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తానని మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. పలు గ్రామాలలో ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో వెంకటరెడ్డి, సందీప్‌రెడ్డి, రాపోలు నర్సయ్య, గోపాల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారాస మాటలు నమ్మకండి



## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

*త్రిపురారం,6నవంబర్,ప్రభాతవార్త:*

గత తొమ్మిదేళ్ల ప్రభుత్వ హయాంలో వివిద వర్గాల ప్రజలు మోసం చేసిన భారాస మాటలు నమ్మి మోసపోవద్దని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల ప్రణాళిలో పేర్కొన్న 6గ్యారెంటీ హామి పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ రాబోయే 20రోజులు పార్టీ కొరకు కష్టపడి పని చేయాలని, హామీల అమలలో విఫలమైన బిఆర్ఎస్ నాయకులను ఇండ్లముందుకు వస్తే ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, ఆలంపల్లి జానయ్య,అనుముల నర్సిరెడ్డి, కసిరెడ్డి నరేష్,చిలుముల శ్రీను, కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ కూతాటి సాంబయ్య, జహంగీర్,నగిరి శ్రీను, అభిముళ్ల వెంకటేశ్వర్లు(పండు) అజయ్ ,రవి, కమలహాసన్

## భారాస హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం



**కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్‌రెడ్డి**

*త్రిపురారం,6నవంబర్,ప్రభాతవార్త:*

తన తండ్రి కుందూరు జానారెడ్డి హయాంలో జరిగిన అభివృద్దే తప్ప ఐదేళ్ల భారాస పాలనలో నియోజకవర్గ అభివృధినద శూన్యమని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు అంజనపల్లి, నీలాయిగూడెం,ఘంటారావు క్యాంపు,రాగడప గ్రామాలలోని బిఆర్ఎస్‌కు చెందిన సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల భారాస పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని, అసందర్భ హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పనిచేసి 6గ్యారెంటీ హామీలపై ప్రజలలో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ప్రచారంతో పాటు నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పోల్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గట్టు యాదగిరి, అనంతరెడ్డి.నర్సిరెడ్డి, ధన్‌సింగ్‌నాయక్, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, బొల్లం వెంకటేశ్వర్లు, పులి కృష్ణయ్య, బుర్రి వెంకయ్య, బాలకృష్ణ, నజీమ్, కొండల్, పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 6 - ప్రభాతవార్త:



కాలేజ్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఆదేశాల మేరకు రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పిల్లలకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ హవీలా పాల్గొని మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సామాజిక సేవలో భాగంగా స్కూల్ విద్యార్థులకు ఆంగ్లభాష, సైన్స్‌లో పట్టు సాధించేందుకు విద్యను నేర్పించేందుకు వారికి నచ్చిన అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు అన్ని అంశాలను ప్రిన్సిపాల్ వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ.వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటేలో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 6 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనపర్చారు. సన్‌రైజ్ స్పోర్ట్స్ అండ్ చారిటీ క్లబ్ పాల్వంచ ఆధ్వర్యంలో జియర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ 2023-24 నవంబర్ 5న గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వేదికగా కరాటేలో జూనియర్ విభాగంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి పవన్ శ్రీకర్, ప్రథమ బహుమతి, 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఈశ్విత ప్రథమ బహుమతి సాధించింది. వీరిని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పాల్వంచ వాసవీ క్లబ్‌కు పతకాలు

పాల్వంచ, నవంబర్ 6 - ప్రభాతవార్త:



ఉభయ జిల్లాల వాసవీ క్లబ్స్ గవర్నర్ దోసపా టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మణుగూ రులోని తుళ్లూరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన 14 క్లబ్బుల సేవా కార్యక్రమంల ప్రదర్శనలో పాల్వంచ వాసవీ క్లబ్‌కు పతకాలు దక్కాయి. బెస్ట్ వాసవీ క్లబ్ అనే అవార్డును వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ జూలూరు మల్లేష్‌కు వచ్చింది. వనిత వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మణికి సూపర్ బెస్ట్ ప్రెసిడెంట్‌గా అవార్డు దక్కింది. బ్యానర్ ప్రజెంటేషన్, బెస్ట్ ఆల్బమ్‌కు, డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో బెస్ట్ ఆఫీసర్‌గా పెండ్యాల రోజాలక్ష్మీకి వచ్చింది. ఈ సందర్భంగా క్లబ్‌ని అన్ని సేవా కార్యక్రమాలు ముందుండి నడిపించినందుకు చలువాది ప్రకాష్‌కు పూలమాల అందజేసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జున్, దారా నరసింహారావు, పొలిశెట్టి శివకుమార్, గూడెపు శ్రీనివాస్, వంకధార ఇందిరా, రేపాక పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# జోష్ తగ్గిన మెచ్చా ప్రచారం

**-మండల అధ్యక్షుడు లేకుండానే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే**

**-నాయకత్వ లోపంతో మండలంలో బీఆర్ఎస్ గెలుపు సాధ్యమేనా**

ములకలపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రచారానికి జోష్ తగ్గినట్లయింది. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు మండల నాయకత్వంతో కలిసి పనిచేస్తుంటే ములకలపల్లి మండలంలో మాత్రం అందుకు భిన్నంగా బీఆర్ఎస్ తీరు ఉంది. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారానికి వస్తే మండల అధ్యక్షుడు ఆ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంపై రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు సాధ్యమేనా అని పలువురు విస్మయానికి గురవుతున్నారు. సోమవారం మండలంలో కొత్తగంగారం, పాతగంగారం, మోటుగూడెం, రాచన్నగూడెం, జిన్నెలగూడెం, జగన్నాధపురం, రాచన్నపేట,



ముత్యాలంపాడు, తోగ్గూడెం, చింతపేట గ్రామాల్లో ఎమ్మెల్యే మెచ్చా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆయన ప్రచారం జరుగుతున్నంత సేపు మండల అధ్యక్షుడు ఆ ప్రచారంలో పాల్గొనకపోవడంతో కొందరు కార్యకర్తలు, ప్రచారానికి వెళ్లిన సమయంలో ఓటర్లు ఒకింత అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యేకు మండల అధ్యక్షునికి మధ్య ఏం జరిగిందో తెలియకపోవడంతో అలకబూనినట్లు నేతలు భావిస్తుండగా అసలు మండల అధ్యక్షుడు ఎన్నికల ప్రచారానికి దూరం ఎందుకు అయ్యారో చెప్పలేని స్థితిలో నాయకత్వం ఉండటం పలువురిని ప్రశ్నించేలా చేస్తుంది. ఇటీవల ఎన్నికల ఇన్‌చార్జ్ ఎంపీ నామా నాగేశ్వరరావు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించిన సమయంలో కొందరు కార్యకర్తలు, నాయకులు మండల అధ్యక్షునిపై ఫిర్యాదులు చేయడంతోనే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేకు దూరంగా ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని పక్కన పెట్టి ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పథకాలను చూసి, నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు మద్దతు పలకడంతో పాటు తనను కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరడంతో ఈ వ్యవహారం అంతుచిక్కని కొందరు మిన్నకుండిపోయారు. ఏం జరిగిందో.. ఏమో తెలియదు కానీ ఈ ఎన్నికల ప్రచారంలో చివరి సమయంలో ఎమ్మెల్యేతో కలిసి మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ప్రచారం చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుంజా నాగమణి, గడ్డం భవానీ, సవలం సుజాత, సున్నం సుశీల, ములకలపల్లి ఎంపీటీసీ మెహరామణి, వైస్ ఎంపీపీ గోలి రమణ, మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, పామర్తి వెంకటేశ్వర్లు, కొమరం దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, నందమూరి సురేష్, రమణ, కొండవీటి రాజారావు, బిక్కుమళ్ల సుధాకర్, చందర్‌రావు, సీతారాములు, కుంజా రాంబాబు, తుర్రం శ్రీను, పుష్పాల సాయి, బొంతు నందు, తాటి ప్రవీణ్, తాటి రాజారావు, ముత్యాలరావు, పామర్తి గోపి, మిడియం బాబూరావు, కుంజా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, నవంబర్ 6 - ప్రభాతవార్త:



అప్పుల బాధలు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని కూలీలైన్‌కు చెందిన నాజు (36) అప్పుల బాధతో గత కొన్ని రోజులుగా తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో చేసేదేమీ లేక సోమవారం ముర్రేడువాగు బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## నామినేషన్ వేసిన మంత్రి సతీమణి ఉషాదయాకర్‌రావు

పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్‌పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందచేశారు. ఆమెవెంట తొర్రూరు జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్,దేవరుప్పుల సర్పంచ్ ఈదునూరి రమాదేవి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరిక

దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం పెద్దతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు గుగులోతు సురేష్, నరేష్, గుగులోతు వెంకన్న, ప్రశాంత్, భూక్య సందీప్, ఆంబోతు రాములు, గుగులోతు సురేష్ సోమవారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, మేకల సంపత్, మండలపార్టీ యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్‌నాయక్, గుగులోతు రాములు, గుగులోతు పవన్, గుగులోతు రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ సాక్షిగా 290 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని చాకలి ఐలమ్మ సాక్షిగా ఐలమ్మ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వీరన్న, రజక సంఘం జిల్లా నాయకులు సత్తెనపల్లి రమేష్, కొండపల్లి రాంబాబు, చంచలపు చంటి, ఐఎన్‌టిసి నాయకుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో 290 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల గోవర్ధన్, చంచల సత్తిబాబు, చంచలపు శ్రీను, నిమ్మల ఆంజనేయులు, పునుగుపాటి వాసు రామయ్య, సత్తెనపల్లి రమణయ్య, వడ్లకుంట సత్యం, చంచలపు శ్రీకాంత్, కొండపల్లి రాకేష్, నకరికంటి రమణయ్య, నిమ్మల రాములు, ధర్మరాజు, లక్ష్మణ్, చంచలపు సీతయ్య, చంచలపు రాజయ్య, చింతలపూడి సాయికుమార్, చంచలపు సతీష్, కుదురుపాక నరసింహారావు, నిమ్మల వెంకటేశ్వర్లు, రమేష్, నిమ్మల ఆదినారాయణ, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**-గొమ్మూరు కాలనీ నుండి**

నాగినేనిప్రోలు పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గొమ్మూరు కాలనీలో నివాసముంటున్న స్థానిక వాసులైనటువంటి సుమారు 120 యాదవ, చాకలి, నాయక, లంబాడి, కుమ్మరి, రజక కుటుంబాలు గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మమ్మలను మోసపూరిత మాటలతో మోసం చేస్తూ, ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు సక్రమంగా అందేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించేందుకు మా పయనం ఉంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా మా భుజాలపై వేసుకొని గుండెల నిండా కాంగ్రెస్ అభిమానాన్ని నింపుకొని, కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తామని తీర్మానం చేసి, కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ వార్డుల్లో సమస్యలు కోకొల్లలు

**- సమస్యలు పట్టని వారికి ఓట్లు ఎందుకు???**

**- బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్**



కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త: నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపాలిటీ మారినప్పటికీ పట్టణంలో సమస్యలు మాత్రం ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీలోని 18,19,20 వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వెల్డింగ్ షాపులో బిల్డింగ్ చేస్తూ తాపీ పని చేస్తూ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం రోజు రోజుకు అధ్వాన్నంగా తయారవుతుందని, ఇక్కడ నుంచి ఏ నాయకుడు గెలిచినా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పరిస్థితి ఇలా తయారైందని విమర్శించారు. మున్సిపల్ వార్డుల్లో, మారుమూల గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయని, తప్ప వాటికి పరిష్కారాలు మాత్రం దొరకడం లేదని అన్నారు. అందుకే మన ఓట్లు మనమే వేసుకొని మన అభివృద్ధిని మనమే చేసుకుందామని అన్నారు. వేల కోట్ల నిధులను అభివృద్ధి కోసం తీసుకొని వచ్చామని చెపూనత ప్రజలను మోసం చేస్తున్నారని తప్ప అభివృద్ధి మాత్రం చేయడం లేదని అన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి బీఎస్పీ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, కేతిని కుమారి, కోలా మల్లికా, రాహుల్ పాల్గొన్నారు.




## గుగులోత్ ధర్మా మృతికి సంతాపం

కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త: గిరిజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీపీఎం రాష్ట్ర నాయకుడు, సీపీఎం పార్టీ మాజీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి, జూలూరుపాడు మండల మాజీ జెడ్పీటీసీ గిరిజనుల ముద్దుబిడ్డ గుగులోత్ ధర్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



## హోంగార్డుకు జైలుశిక్ష

కొత్తగూడెం లీగల్, నవంబర్ 6 - ప్రభాతవార్త: భార్య ఆత్మహత్యకు కారణమైన హోంగార్డుకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్‌అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.భానుమతి సోమవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన భూక్యా లక్ష్మీ తన పెద్ద కుమార్తె ప్రమీలను హోంగార్డు ధరావత్ చంద్రుకు ఇచ్చి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిపించామని, వారిద్దరికి ఇద్దరు కుమార్తెలని, 16.12.2015న బాగా తాగి వచ్చి ప్రమీలను కొట్టాడని, తన ఇంటికి వచ్చి పడుకున్నారని, తెల్లవారి పిల్లలను స్కూల్‌కు తీసుకొని వెళ్లేందుకు చంద్రు ఇంటికి వెళ్లిందని, నిన్న ఎక్కడికి వెళ్లావు అని దుర్భాషలాడుతూ దూషించారు. దీంతో మనస్థాపానికి గురైన ప్రమీల చంద్రు ముందే కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుందని, 17.12.2015న ఫిర్యాదు చేయగా అప్పటి పాల్వంచ రూరల్ ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసుకున్నారు. అదే రోజు రాత్రి 10 గంటలకు ప్రభుత్వ ఆస్పత్రి కొత్తగూడెంలో చికిత్స పొందుతూ తన కుమార్తె చనిపోయిందని తెలిపింది. చంద్రుపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా పది మంది సాక్షుల విచారణ అనంతరం చంద్రుపై నేరం రుజువైందని భావించి కోర్టు ఐపీసీ 306 ప్రకారం ఐదు సంవత్సరాలు సాధారణ కారాగార శిక్ష, రూ.3 వేలు జరిమానా, 498(ఎ) ప్రకారం ఒక ఏడాది జైలు శిక్ష రూ.వెయ్యి జరిమానా విధించారు.

## ఈ నెల 8న కూనంనేని నామినేషన్

కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త: కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఈనెల 8వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. స్థానిక శేషగిరి భవన్‌లో ఆయన మాట్లాడుతూ... పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం స్థానాన్ని సీపీఐ కేటాయించారని, నామినేషన్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి బస్టాండ్ సెంటర్ వరకు రానయలీ నిర్వహిస్తున్నామని, బస్టాండ్ సెంటర్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం అనంతరం కూనంనేని నామినేషన్ దాఖలు చేసానతరని చెప్పారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వం హాజరవుతుందని అన్నారు.

## పాల్వంచలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

పాల్వంచ క్రైం, నవంబర్ 6 - ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని.. ఎవరు భయాందోళనకు గురికావొద్దని.. ప్రలోభాలకు లొంగవద్దని పాల్వంచ పోలీసులు ఓటర్లకు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పాల్వంచలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటు వేయాలని ఏదైనా సమస్య వస్తే డయల్ 100కి ఫోన్ చేస్తే వెంటనే వారికి అండగా ఉంటామని, ఎల్లప్పుడు ఎల్లవేళలా పోలీసులు మీతోనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయం

చంద్రుగొండ, నవంబర్ 6 - ప్రభాతవార్త:



భారస ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయమని భారత అశ్వారావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ఉప్పల వెంకటరమణ రాజకీయ జోశ్యం చెప్పారు. చంద్రుగొండలో ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేరసిన అభివృద్ధిని వివరించి ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిసానతమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఇద్దరి రిమోటల మధ్య పనిచేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా ఉందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 11 వేల కుటుంబాలకు 25,957 ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. ఈ నెల 13న దమ్మపేటలో జరగనున్న సీఎం ఆశీర్వాద సభ విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 13న దమ్మపేటలో జరగనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సయ్యద్ రసూల్, సూరా వెంకటేశ్వరరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ ధర్మ మృతి పట్ల సీపీఐ శ్రేణులు సంతాపం

జూలూరుపాడు, నవంబర్ 6 - ప్రభాతవార్త:



గిరిజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జిల్లా సంఘ కార్యదర్శి జూలూరుపాడు మండల మాజీ జెడ్పీటీసీ గుగులోత్ ధర్మ అనారోగ్యంతో మృతి ఆదివారం చెందారు. సోమవారం ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని సీపీఎం శ్రేణులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ జిల్లా నాయకుడు చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎర్రబాబు, షేక్ నాగుల్ మీరా, వీరబద్రం, చాంద్‌పాషా ఉన్నారు.

## సీపీఎం నేత గుగులోత్ ధర్మ మృతికి వనమా సంతాపం

కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:



సీపీఎం సీనియర్ నాయకుడు గుగులోత్ ధర్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, కాసుల వెంకట్, బత్తుల వీరయ్య, ఎండీ రజాక్, సత్యనారాయణ, రాజేష్‌లు ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

**- కృతజ్ఞతలు తెలిపిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ**

కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త: కొత్తగూడెం బీఆర్ఎస్ ఇంచార్జి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచనలతో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కొత్తగూడెం పట్టణం నుంచి దాదాపుగా 30 వేలకు పైగా భారీగా తరలి ప్రజలు వచ్చారు. ప్రకాశం స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై సీఎంకు కౌన్సిలర్లు మెమోరాండం అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా 36 వార్డుల నుంచి భారీ ఎత్తున విచ్చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు వార్డుల్లో ప్రజలకు పోలీస్ సిబ్బందికి అధికారులకు, అనధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం

**-బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు**
**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 6 :**
ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలిటీలోని పూలమార్కెట్ ఏరియాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం అని పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో మరోసారి తమను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆప్పటికే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరో సారి అవకాశం కల్పించాలని కోరారు. తొలుత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు పర్యవేక్షణలో కొత్తగూడెం నియోజకవర్గ నోడల్ అధికారి లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్‌జీఎస్ డిగ్రీ కాలేజీలో, సింగరేణి ఉమెన్స్ కాలేజీల్లో విద్యార్థులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరుక మాత్రమే ఓటింగ్ ఉంటుందని, ప్రతీఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ1 రాంబాబు, సాంబయ్య, కాలేజీ ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, తెలంగాణ సాంస్కృతి సారధి టీం లీడర్‌లు పాల్గొన్నారు.



## నామినేషన్ పత్రాలు సమర్పించిన బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న డా.తెల్లం వెంకట్రావ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భద్రాచలం రిటర్నింగ్ అధికారి మంగీలా ల్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈనెల 9వ తేదీన తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరపున మరో నామినేషన్ దాఖలు చేయ నున్నారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన తేదీ నుండి ఇప్పటివరకు భద్రాచలం ఎస్టీ నియోజకవర్గం రిటర్నింగ్ అధి కారి వద్ద నాలుగు నామినేషన్‌లు దాఖలయ్యాయి.

## ప్రజాపంథా మద్దతు కోరిన తుమ్మల

**- కమ్యునిస్టు ఎజెండాను మంత్రిగా అమలు చేశా**
**- ఏ మంత్రులు చేయని అభివృద్ధి గుండాల**
**- ప్రజాపంథా కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి**



**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 6 :**
ఖమ్మం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు సోమవారం నగరంలోని సిపిఐ యంఎల్ ప్రజాపంథ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యారు. రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును మర్యాదపూర్వకంగా కలుసుకొని ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ మంత్రులు మారుమూల దట్టమైన గుండాల మండలంలో పర్యటన చేయలేదని గుర్తుచేశారు. తన హయాంలో మంత్రిగా ఈ మండలంలో పర్యటించి రహదారులతో అభివృద్ధి బాట పట్టించానని ప్రస్థావించారు. దారి తెన్ను లేని గుండాలను దారికి తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని వివరించారు. అప్పట్లోనే రాజకీయాలకతీతంగా మంత్రిగా ఉండి కమ్యునిస్టు ఎజెండాను అమలు చేశానని ఈ విషయాన్ని ఏ చెట్టునూ పుట్టనూ అడిగినా తెలుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ని కాంక్షిస్తు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలని కార్యదర్శి రంగారావును తుమ్మల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, మానుకొండ రాధాకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు వల్లే సాగునీటి కష్టాలు దూరం

**తండాల్లో తుమ్మలకు గిరిజనుల స్వాగతం**

**రఘునాథపాలెం, ప్రభాతవార్త నవంబర్ 6:**



ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచార నిమిత్త అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకి స్వాగతించి రోడ్‌షోలో పాల్గొన్నారు. పంగిడి, మూలగూడెం, కెవి బంజర, రజబ్‌అలీ నగర్, ఎన్‌వి బంజర, మంగ్యాతండాల్లో గిరిజనులు సాంప్రదాయరీతిలో స్వాగతించి పూలవర్షం కురిపించారు. ఎడ్లబండి తోలి ఎన్నికల ప్రచారం నిర్వహించిన నాగేశ్వరరావు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలో సాగునీటి కష్టాలను దూరం చేస్తానని హామీ ఇచ్చారు. రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి బాటలు వేసిన ఈ ప్రాంతంలో గిరిజనులు గౌరవంగా బ్రతికేలా జీవించడానికి అన్నిరకాల అభివృద్ధి ఫలాలు అందించానని గుర్తుచేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లి రఘునాథపాలెం మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన మహిళలు హారతులతో తుమ్మలకు సంఘీభావం ప్రకటించి కోలాట నృత్యాలు చేశారు.

## రూ.3.70 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద మధుప్రసాద్ ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయవాడకు చెందిన పొడిశెట్టి యశ్వంత్ రెడ్డి, అశోక్, గుడిపూడి దుర్గాప్రసాద్ విజయవాడలో కూలి పనులు చేసుకుంటున్నారు. వీరు మోటార్ సైకిల్‌పై 13 కిలోల గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసి విజయవాడలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఈ పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 13 కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ 3.70లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## ఐరాస పర్యావరణ ఆడిటింగ్ థర్డ్ బృందం తనిఖీ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
పర్యావరణాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయంగా కార్బన్ క్రెడిట్ ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశంతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ నమోదు చేసిన పయనీర్ అసోసియేషన్ భద్రాచలం వారి నేతృత్వంలోని జీకేఎఫ్ అగ్రో ఫారెస్ట్రీ సంస్థ పని చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ థర్డ్ పార్టీ వాలిడేషన్ ప్రక్రియలో భాగంగా కార్బన్ చెక్ సంస్థ ఆడిటింగ్ బృందం సభ్యులు లలిత్, ప్రశాంత్ కార్బన్ ప్రాజెక్ట్‌కి సంబంధించినటువంటి డాక్యుమెంట్స్‌ని, సంస్థ పనితీరును, జీకేఎఫ్ సంస్థ రైతులతో పాటు వివిధ రైతు సంఘాలతో చేసుకుంటున్నటువంటి ఒప్పంద పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతోపాటు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ పనితీరును, రికార్డుల నిర్వహణ తనిఖీ చేసిన పిదప సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సోంపల్లి గ్రామంలోని గ్రామ ప్రజలను కలవడంతోపాటు, పండగరాములు, తాటి లక్ష్మి, తాటి శంకరమ్మతో పాటు తదితరుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృంద సభ్యుడైన లలిత్‌తో పాటు సంస్థ అధిపతి పాషా, క్లైమ్ ట్రిక్ సంస్థ ప్రతినిధులు షాహిద్, మృదుల్, సోంపల్లి రైతులు రాములు, రమేష్, వెంకన్న, రామిరెడ్డిలు కూడా ఈ పర్యటనలో పాల్గొని కమిటీ సభ్యులకు తమ వ్యవసాయ క్షేత్రాలను చూపించడంతో పాటు తమ సాగు పద్ధతులను కమిటీ సభ్యులకు వివరించారు.



## పినపాక ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రదేశాన్ని పరిశీలించిన ఆర్వో ప్రతీక్ జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 6 :**



ఈ నెల 30న జరగనున్న పినపాక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రదేశాన్ని సోమవారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పరిశీలించారు. ఆయన ఎన్నికల విభాగం అధికారులతో కలిసి మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ సందర్శించి అక్కడి ప్రదేశాన్ని పరిశీలించి బస్సులు, ఎన్నికల సిబ్బంది, ఈవీఎంల పంపిణీ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సందర్భంగా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఇప్పటి నుండే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 35 వేల దొంగ ఓట్లు తొలగించాలి

-లేనిఎడల ఎన్నికలు నిలిపివేయాలి
-ఇంటినెంబరు లేకుండా ఓట్ల నమోదు
-అధికార పార్టీతో అధికారులు కుమ్మక్కు
-కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
-ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల



ప్రభాతవార్త ఖమ్మం,నవంబర్ 6: జిల్లాలో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 35వేల పైచిలుకు దొంగఓట్లు నమోదు చేశారని వాటిని తొలగించేవరకు ఎన్నికలు నిలిపివేయాలని లేనియెడల ప్రజల్లో తిరుగుబాటు కొని తెచ్చుకోవద్దని ఖమ్మం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం తన ఎన్నికల పర్యటనలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగినసభల్లో ప్రసంగిస్తు ఓట్ల తుది జాబితా ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో దొంగ ఓట్ల పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇంటినెంబరు లేకుండా నమోదు చేసిన ఓట్లను తక్షణమే తొలగించాలని గతంలో తొమ్మిది ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు పంపినప్పటికీ ఉలుకు పలుకు లేదని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా నమోదు చేసిన దొంగ ఓట్ల వివరాలను మరోవిడత కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని ఈ మేరకు నియోజకవర్గాల వారీగా నమోదు చేసిన అలాంటి ఓట్ల వివరాలను అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అయిదు నియోజకవర్గాల్లో 35వేల దొంగ ఓట్లు ఉన్నవాటిని గుర్తించామని జిల్లా కలెక్టర్ అధికార పార్టీతో కుమ్మక్కై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ దొంగ ఓట్లు చేర్పించారాని ఆరోపించారు. ఇంతజరుగుతున్నా కూడా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గత ఫిర్యాదులను పట్టించుకోలేదన్న అపవాదు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతిఘటించేవరకు చూడవద్దని తక్షణమే దొంగ ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తీసివేయాలని కోరారు.




## క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలో ఆర్జేసీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 6, ప్రభాతవార్త :



ప్రముఖ బహుళ జాతికంపెనీలు కోల్యాబ్రా, హెచ్‌సీఎల్‌లు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఖమ్మం నగరంలోని ఆర్జేసీ కళాశాల విద్యార్థులు పాల్గొని ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలో ఎంసీఏస్ 3వ సంవత్సరం చదువుతూ ఎంపికైన విద్యార్థులు ఎస్‌కె సల్మా, ఎన్ సాత్వికలకు ఆయా ఉద్యోగాల ద్వారా వేతనంగా సంవత్సరానికి రూ. 3,4లక్షలు లభిస్తుందని వెల్లడించారు. తమ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు దీటుగా ప్లేస్‌మెంట్ సాధించడం గర్వకారణమన్నారు. గతంలో కూడా తమ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు బహుళ జాతి సంస్థలలో ప్లేస్‌మెంట్‌లు సాధించి ఉన్నత హోదాలో స్థిరపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ లింగయ్య, టీపీవో జ్యోతిరమ్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గుమ్మంలో మహిళా ఉద్యోగుల కార్ షోరూం

ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 6:



ఖమ్మం గుమ్మంలో మహిళా ఉద్యోగుల కోసం ప్రప్రథమంగా టాటా మోటార్స్ వారి సౌజన్యంతో అధీకృత డీలర్ వెంకటరమణ మోటార్స్ ద్వారా ఎక్స్‌క్లూసివ్ ప్రత్యేక ఆకర్షణ తో కేవలం ఈ సంస్థ ద్వారా స్థాపించడం జరిగిందని వివిసి మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. వైరా రోడ్‌లోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన నూతన శాఖను సంస్థ ఛైర్‌పర్సన్ ద్రౌపది ప్రముఖవైద్యురాలు బోడేపూడి శైలజతో కలిసి ప్రారంభించారు. ఇండియాలో మొదటి మహిళా కార్ షోరూం హైదరాబాద్‌లో ప్రారంభించిన తరువాత రెండవది ఖమ్మంలో స్థాపించడం జరిగిందని వివరించారు. ఈ షోరూం మొత్తం కింది స్థాయినుంచి పై స్థాయి వరకు సెక్యూరిటీ, డ్రైవర్లు వరకు మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో కొనసాగుతుందని సరికొత్త మోడళ్ళ మైలేజీ,టెస్ట్ డ్రైవింగ్ సైతం నిపుణులైన వారిచే కొనసాగుతుందని తెలిపారు.

## ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున పేదలకు పట్టాలు పంపిణీ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే : పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 27వ డివిజన్ అంబేద్కర్ భవన్ వద్ద పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, మాట్లాడారు. ఖమ్మం నగరంలో ఇంత పెద్ద ఎత్తున పేదలకు పట్టాలు పంపిణీ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ నెం.58 ద్వారా నగర వ్యాప్తంగా దాదాపు 4వేల మంది పట్టాలు స్వయంగా పంపిణీ చేశానని అన్నారు. పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ఇళ్లకు పట్టాలు ఇచ్చి వాళ్ళను ఆ ఇంటికే యజమానులను చేశామని వివరించారు. మన కల సాకారం చేసిన సీఎం కేసీఆర్‌కి మనం రుణపడి ఉండాలని, అందుకు వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించడం ద్వారా వారి రుణం తీర్చుకోవడం అవుతుందని అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సమన్వయ కర్త ఆర్‌జేసీ కృష్ణ, ధనాల రాధా కొండయ్య, తిరపయ్య, వడెల్లి లెనిన్, మస్తాన్, ధనాల శ్రీకాంత్, వల్లూరి తిరుపతిరావు, సింగు శ్రీను, కుమ్మరి వెంకటేశ్వర్లు, పల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో నిష్ణాతులకు ఆత్మీయ సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలోని ఓ హోటల్‌లో యూనిట్ ఆఫ్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్పొరేటర్ బిజి.క్లెమెంట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ బాబు, ఇటీవల ఐఎంఏ నిర్వహించిన ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల వారిని శాలువాతో సత్కరించారు. సన్మాన గ్రహీతలు డాక్టర్ ఎం.ఎస్ న్యూరో సర్జన్ జగదీష్ బాబు, డాక్టర్ టీ.పవన్, డాక్టర్ అంబటి విమలలను అభినందించారు. అనంతరం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ వైఎంసీఏను ఖమ్మంలో స్థాపించిన సందర్భంగా బ్రోచర్‌ను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. వైఎంసీఏ, యూనిట్ ఆఫ్ హెల్పింగ్ హాండ్స్ యొక్క విశిష్టత, వారు చేస్తున్న సేవలను మంత్రి పువ్వాడ కొనియాడారు. సమాజ హితం కోసం పని చేస్తున్న ఈ సంస్థ కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. పేదరికంలో ఉండి చదువుకోలేని విద్యార్థులకు చేయూతనిస్తు వారి ఆర్థిక పరిస్థితులను బట్టి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే సంస్థ ముఖ్య ఉద్దేశం అని సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు రత్నాకర్, స్వర్ణకుమారి, డాక్టర్ డి.వెంకట్, కేఎంసీ కోఆప్షన్ సభ్యురాలు మేరీ జయశీల, సుఖభోగి కోటేశ్వరరావు, జి.ఎల్లయ్య, జెట్టి సుధాకర్, జెపివి శేఖర్‌బాబు, కందుల ఉపేందర్, చిలకలుత్రిని కనకయ్య, జెపి సత్యానందం, గౌతమి, శిల్ప, గుమ్మడి కనకరాజు, పిల్లి విజయ పాల్, జుగుంట్ల శ్రీనివాస్, పి.శేఖర్ రాజు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్

-వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించండి
-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పేద ప్రజలు బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ అని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుమ్ముగూడెం మండలం పెద్దకమలాపురం గ్రామంలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ పథకాలను పెట్టిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని, ఆ పథకాల ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామరావు, శిరపు అప్పలరెడ్డి, దర్సి సాంబశివరావు, కుర్సం మారయ్య, తెల్లం



హరికృష్ణ, లంకా శివ, సోడి చంటి, కొమరం బాలరాజు, వర్సా ప్రసాద్, వర్సా గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

-బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శి కొప్పుల సాగర్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కమలాపురం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య కొప్పుల సాగర్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సాగర్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకా శ్రీనివాస రావు, బైరెడ్డి సీతారామారావు, తెల్లం హరికృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ 25వ డివిజన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డబోయిన నరసింహరావు ఆధ్వర్యంలో డివిజన్‌లో గడప గడపకు తుమ్మల అనే నినాదంతో విస్తృతంగా



ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తుమ్మూరు రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, బీసీ సెల్ బండారు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మార్గంపూడి నాగభూషణం, మహమ్మద్ జానీ, వెంకన్న, కవి, ఉపేందర్, కృష్ణమూర్తి, ప్రేమ్ కుమార్, సైదాబీ, మంగమ్మ, బ్యులు, భారతి పాల్గొన్నారు.




## దానధర్మ ట్రస్ట్ పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 6 :*



మణుగూరు మండలం, పట్టణంలో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 100 మంది పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. అనంతరం ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ మాట్లాడుతూ పినపాక ఏజెన్సీలో ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్యామల, స్వరూప, రజిత, శ్రావన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

*మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్ 6 :*



మణుగూరు మండల కేంద్రంలో సోమవారం దారుణ ఘటన చోటు చేసుకుంది. వరకట్న వేధింపులు తట్టుకోలేక ఓ మహిళ ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మణుగూరు మండలం పీవీ కాలనీలో సూపర్ బజార్ ఏరియాలో నివాసం ఉండే గంగాదర ఉదయ్‌కుమార్ భార్య ప్రియాంక(33) తన భర్త, కుటుంబ సభ్యులు వరకట్న వేధింపులకు తట్టుకోలేక ఆదివారం రాత్రి క్వార్టర్స్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సోమవారం మణుగూరు ఎస్సై శ్రీను సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలికి కూతురు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రచార సామాగ్రి అందజేసిన ఎంపీపీ

*అశ్వాపురం,నవంబర్06,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మిట్టగూడెం, కళ్యాణపురం, బట్టీలగుంపు, అమెర్దా, మల్లెలమడుగు, మొండికుంట పంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోమవారం ఎంపీపీ ముత్తినేని సుజాత గడపగడపకు ప్రచార సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ముత్తినేని వాసు ఓరుగంటి రమేష్‌బాబు వేములపల్లి రమేష్ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ మండల అధ్యక్షుడు చుంచు ప్రవీణ్ అక్కినపల్లి రమేష్ బైగాని శివ రాగం మల్లయ్య బచ్చు వెంకటరమణ వేల్పుల నారాయణ ఆవుల రవి సామకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు ఆరు గ్యారంటీల ప్రచారం

### పినపాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

*పినపాక, నవంబర్ 06, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిపోయిన శ్రీవాణి, మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్లారం పంచాయతీ చిన్నరాజుపేట గ్రామంలో ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి అనేక పథకాలపై ప్రచారం నిర్వహించారు. పినపాకలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోలెం కల్యాణి, తోలెం స్వప్న, గంగిరెడ్డి బ్రదర్సు, ఉడుముల రవీంరద్ రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, వెంకట రెడ్డి, తోలెం అర్జున్, కొమరం రాములు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం భుజంగరావు, ఇర్ప కాంతరావు, పాయం సోమయ్య, కొమరం రామనాథం, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహించొద్దు

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

*పినపాక, నవంబర్ 06, ప్రభాతవార్త*



పంచాయతీ కార్యదర్శులు తమ విధుల్లో అలసత్వం వహించరాదని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో ఎంపిఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. ఉప్పాక పంచాయతీలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికకు వెళ్లే రహదారిని ఆయన పరిశీలించారు. గతంలో వరదలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించి రహదారిపై నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేసానమని తెలిపారు. అనంతరం ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ పరిధిలో బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ఉదయం 5 గంటల నుంచి చెత్త సేకరణ చేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలు శుభ్రం చేసి ట్యాంకులతో నీరు పోయాలన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ శానిటేషన్ పనుల ఉతప్పనిసరిగా చేయాలన్నారు. నిరంతరం గ్రామ పంచాయతీల్లో పర్యటించి పనులు తనిశీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరికలు

*దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, తీగల రామచంద్రు, తీగల వీరస్వామి, గొడిశాల సోమయ్య, బట్ట ప్రకాష్; దూదిమెట్ల భయ్యాలు, తీగల వెంకన్న ఉన్నారు. కార్యక్రమంలో దయ్యాల వెంకటేశ్, బట్ట అబ్బయ్య, తీగల అంజయ్య, వంగాల మల్లయ్య, గొల్లపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కడారి అంజయ్య, దేవరుప్పుల పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రేగా

*అశ్వాపురం,నవంబర్06,ప్రభాతవార్త.*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కందిమళ్ళ శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డికి సోమవారం వారి స్వగ్రామం మొండికుంటలో వారి కుటుంబసభ్యులు దశదిన కర్మలను నిర్వహించారు. అదేరోజు ఉదయం మల్లికార్జునస్వామి ఆలయ ధర్మకర్త దేవుడమ్మ గుండెపోటుతో మరణించింది. ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం పార్టీ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ సీనియర్ నాయకులు దైద నారాయణరెడ్డి ఈదర సత్యనారాయణ కొల్లు మల్లారెడ్డి జాలె రామకృష్ణారెడ్డి మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండురోజుల్లో పది నామినేషన్ల దాఖలు

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :*

జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో మూడురోజుల వ్యవధిలో మొత్తం పది నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గం పరిదిలో శనివారం రోజు స్వతంత్ర అభ్యర్థిగా చెగూరి అంజయ్య నామినేషన్ దాఖలు చేయగా, సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా చెవిటి అర్జున్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం(ఎస్సీ) మొదటి రోజు స్వతంత్ర అభ్యర్థిగా బల్లెపాక రాజేశ్ నామినేషన్ దాఖలు చేయగా శనివారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన మారపాక రమేష్ నామినేషన్ వేయగా సోమవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ కుచెందిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొట్టె ఏసోబు నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంలో మొదటిరోజు మంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా, శనివారం స్వతంత్ర అభ్యర్థిగా బాదాం సృజనారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎర్రబెల్లి ఉషాదేవి ఒకసెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే ధర్మసమాజ్‌పార్టీ తరుపున బూడిద సునీల్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు పది నామినేషన్లు దాఖాలు అయ్యాయి.

## కొమ్మూరి గెలుపుకోసం మహిళా కాంగ్రెస్ ప్రచారం

*జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని కుర్మవాడ, వీవర్స్ కాలనీలో కాంగ్రెస్‌పార్టీ మహిళ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోసం సోమవారం గడపగడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి మహిళ కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆలేటి లక్ష్మీ, సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, చెనోజు విజయలక్ష్మీ, బిర్రు చందన, బిర్రు శ్రీలత, మునిబేగం, కూకట్ల సుజాత, బీమానాదం చందన, ఎనగందుల లావణ్య పాక్స్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేశ్, బోరెల్లి సిద్దులు, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



*కల్లూరు, నవంబర్ 06, (ప్రభాతవార్త)*

కల్లూరులోని మార్కెట్ కమిటి ఆవరణలో సో జిల్లా కలెక్టర్ వివి. గౌతమ్ కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ ఖరీఫ్ సీజన్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధరను ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2203, సాధారణ రకం రూ. 2183 మద్దతు ధరను పొందాలన్నారు. మట్టి పెల్లలు, రాళ్ళు, చెత్త, తాలు, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం పూర్తిగా తయారు కాని, కుచించిపోయిన ధాన్యం, కల్తీ తక్కువ రకములు, తేమ లాంటి శుభ్రం చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులను కోరారు. పుల్లయ్య బంజర శివాలయ ఆవరణలో సెర్ప్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసి మధుసూదన్ నాయక్, తహశీల్దార్ పులి సాంబశివుడు, సివిల్ సప్లై డిటి సత్యనారాయణ, ఎంపిడిఓ రవికుమార్, సీఈఓ శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ పిడి విద్యాచందన, ఏపిఎం వెంకట రామారావు, ఏఒ రూప, దీపిక, మల్లిక, గ్రామ సమాఖ్య, ఒబి సభ్యులు, రైతులు వాసిని నారాయణరావు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలి




*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, బయ్యారం తహసిల్దార్ ఇమ్మానుయేల్ అన్నారు. సోమవారం పట్టణంలోని సాహితి, ప్రభుత్వ డిగ్రీకళాశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత భవిష్యత్తుకు విద్యార్థులే కీలకమని అటువంటి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకునే ముందు సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు చుట్టుపక్కల వారికి సైతం ఓటు విలువను తెలిపి ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, కళాశాలల ప్రిన్సిపల్స్, లైబ్రేరియన్ ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్త్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

# బేరసారాలకు ఇదే అదును

*ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్*

గెలుపు ఏక పక్షంగా ఉన్నప్పుడు పార్టీలో అసమ్మతి నేతలు ఉన్నా పెద్దగా పట్టించుకోరు కాని నువ్వానేనా అనేరీతిలో ప్రత్యర్థులు ఉంటే అసమ్మతినేతలను ఏదోఒకవిధంగా బుజ్జగించి దారిలోకి తేవడం కోసవ శతవిధాలా ప్రయత్నం చేస్తారు అందుకు బేరసారాలే తప్ప మరోమార్గం లేదనే వాదనవినిపిస్తుండగా ఇదే అదును ఇది తప్పితే మరల మా వైపు చూసే అవకాశం ఉండదు ఎందుకంటే దాదాపు 5ఏండ్లనుండి ఒకరిపైఒరోపణలు ప్రత్యారోపణలు ఇదే సమయంలో తమ వర్గంను కాపాడుకోవడం కోసం తామే ఆర్థిక భారంను భరించి తమ మద్దతు దారులు చెక్కుచెదరకుండా తమవెంటే ఉంచుకున్న నేతలకు ఈసమయంలోనే తాము ఇన్ని రోజులు పెట్టిన ఖర్చులు అప్పై మరి కొంత ముట్టజెప్పితేనే మదద్దతు అనే రీతిలో భీష్మించుకుని కూర్చున్న నేతలను వారి కోర్కెలను తీర్చడంతో పాటు గెలిచినతర్వాత చేసే డిమాండ్లను కూడా ముందు పెడుతున్నారనే ప్రచారం నడుస్తుంది .మహబూబాబాద్ ,డోర్నకల్‌లో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లో ఉన్న అసమ్మతి నేతలను దారిలో పెట్టడంకోసం ఇప్పటికే పోటీలో ఉన్న అభ్యర్థులు వారి ఇండ్లల్లోకి పోయి గెలుపుకుయసహకరించాలని కోరినా కొందరు సాధ్యంకాదని చెప్పగా ఇన్ని రోజులు గుర్తుకు రాని మేము ఇప్పుడు అవసరం వచ్చిందా అనే ప్రశ్నలు మరికొందరు ఈ సమయం పోతే మరల రాదు ఉన్న వుదే ఇల్లుచక్కబెట్టుకోవాలనే వారు ఇదే అదునుగా బావించి తమ డిమాండ్లనుముందు పెట్టడంతో సాధ్యాసాధ్యాలను అంచనావేసి అలాకాదు మరో మాట చెప్పాలని కోరడం దీనిపై ఇంకా చర్చలు సాగుతూనే ఉన్నవి.ప్రస్తుతం ఈరెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నువ్వానేనా అనేరీతిలో పోటీపడుతున్నాయి ఇలాంటి సమయంలో ప్రతిఓటు ముఖ్యమే అందుకని పోటీలో ఉన్నఅభ్యర్థులు రెండు అడుగులు వెనక్కితగ్గి అసమ్మతి వారితో చర్చలు నడపవసుతున్నారు.ఇప్పటికే రెడ్యానాయక్ డోర్నకల్‌లో ఉన్నఅసమ్మతి నేతలనుకలిసి మద్దతుచకోరిన విషయం విదితమే ఇదే సమయంలో మంత్రి సత్యవతి రాథోడ్ రెడ్యామధ్యవిబేదాలు ఉన్న విషయం విదితమే రెడ్యానాయక్ మంత్రిని కలిసి మద్దతు కోరాడు కాని ఏమేరకు కలిసి వస్తారు అనేది అనుమానమే ఇంకా వారు రెడ్యాతో కలిసి నడవడంలేదు ఇంకా ఏమైనా డిమాండ్లు ఉన్నాయేమో కాంగ్రెస్ అభ్యర్థిఎవ్వరో ఇంకా తెలిక పోవడంతో అసమ్మతి ఎదురుచూస్తుంది.మహబూబాబాద్ విషయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ ఇప్పటికే యంపి కవితను ఎమ్మెల్సీ రవిందర్‌రావును కలిసి సహకరించాలని కోరాడు కాని ఇదే సమయంలో ఈఇద్దరి మద్దతు దారులను మాత్రం శంకర్ నాయక్ కలువలేదు.రవిందర్‌రావు అందరు పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచెయ్యాలని ముందుగాకలిసి కట్టుగా గెలించాలి ఏమైన ఉంటే తర్వాత మాట్లాడు కుందాం మా అబిప్రాయంలను అదిష్టానం దృష్టికి తీసుకుపో పోతామని చెప్పినా ఎందుకోగాని చాలా మంది బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు దీనిని కట్టడి చెయ్యడంలో శంకర్ నాయక్ వెనకబడ్డాడాలేదంటే అవసరంలేదు అనుకున్నాడో ఏమోగాని రాజీనామాలపర్వం నడుస్తుంది ఇదే ఇంకా కీలక నేతలు అదేపార్టీలో ఉన్నాఅసమ్మతి రాగం విన్పిస్తూనేఉన్నారు. వారిని బుజ్జగించి దారిలోకి తేవడం కోసం నానా ఇబ్బందుపడాల్సి వస్తుంది 2018లో మాదిరిగా ఉంటే ఇబ్బందిలేదు కాని ప్రజల మూడ్‌లో తేడాకన్పిస్తుండటంతో ఏదో విధంగా అసమ్మతిలేకుండా చూసుకుని ముందుకుపోవాల్సి పూర్తి బాద్యత అ అభ్యర్థిపైననే ఉంది.నిత్యం ప్రజల్లోనే ఉంటున్నా, అసమ్మతి మాత్రం ఉంది.ఇదే అదునుగా బావించి ఏ డిమాండ్లు ముందు పెడతారో అవ్విఏ మేరకు తీరుస్తాడో చూడాలి ఇక కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ కొత్త అభ్యర్థి దీనికితోడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరతచందర్ రెడ్డి మద్దతు పూర్తిగా ఉండటమేగాక డాక్టర్ గెలుపు బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకుని ప్రచారంలో ఉన్నాడు ఈసీటుకోసం తీవ్రంగా పోటీపడ్డ బలరాం నాయక్,బెల్లయ్యనాయక్ మద్దతు దారుల వద్దకు మాత్రం పోలేదు బలరాం మద్ద దారుడుగా ఉన్న ఘనపురం అంజయ్యను మాత్రం అభ్యర్థి కలిసి మద్దతుకోరాడు ఇంకా ఉన్నకీలకనేతలను కలవాల్సి ఉంది అట్లనే బెల్లయ్యమద్దతుదారులను కలవలేదు కాంగ్రెస్‌లోకి వలసలు జోరుగా సాగుతుండటంతో అ అవసరంలేదను కుంటున్నారో ఏమోగాని అటువైగా అడుగులు పడలేదు. రెండు పార్టీల్లో అసమ్మతి ఇదే అదును అనుకుని ఉండగా వారిని ఏ విధంగా డీల్ చేసి తమ దారిలోకి ఏలా తెచ్చుకుంటారో చూడాలి కాని బిఆర్ఎస్‌కాంగ్రెస్ మధ్యమాత్రం నువ్వానేనా అనేరీతిలో కన్పిస్తుంది.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

### కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎస్పీ అపూర్వరావు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, జిల్లా ఎస్‌పి అపూర్వరావు కలసి సోమవారం పరిశీలించారు. ఆరు నియోజకవర్గాలకు సంబందించిన కౌంటింగ్ కేంద్రాల గదులను, ఈవిఎంలు భద్రపర్చే స్ట్రాంగ్‌రూంలను పరిశీలించి అధికారులకు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. స్ట్రాంగ్‌రూంల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ సెంటర్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయయ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు ఉన్నారు.




## భారీ ర్యాలీతో చీమల నామినేషన్ దాఖలు



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

ఇల్లెందు కాంగ్రెస్-ఐ నుంచి చీమల వెంకటేశ్వర్లు నామినేషన్‌ను దాఖలు చేశారు. సోమవారం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి తహసిల్దార్ కార్యాలయంకు భారీ ర్యాలీతో వచ్చారు. ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ దఫా టికెట్ తనక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన రెండు సార్లు టికెట్ వస్తుందని ఆశించానని కానీ దక్కలేదని ఈ సారి ఖచ్చితంగా అధిష్టానం వద్ద తనపేరు పరిగణలో ఉందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ఓటు బ్యాంకు ఉందని ప్రజలందరూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్యారాషూట్‌లకు టికెట్ కేటాయిస్తే ఓటు వేసే పరిస్థితుల్లో లేరని ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర పెద్దలకు తెలియజేశామన్నారు.

ఎన్డీ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు..

ఎన్డీ పార్టీల అభ్యర్థి మెకాళ్ల కృష్ణ సోమవారం నామినేషన్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో రాష్ట్ర ప్రజలకు ఒనగూరిందేమీ లేదని అన్నారు. హామీలకే తప్ప వాటి అమలుకు మాత్రం ప్రజలు నోచుకోవడం లేదని అన్నారు.

## గ్రామాల్లో హరిప్రియ విస్తృత ప్రచారం



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

ఇల్లెందు మండలంలోని బోయితండా, మాణిక్యారం, మసివాగు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ బీఆరెస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఇల్లెందులో బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి ఫలాలను అర్హులైన వారందరికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులు కేవలం అభూతకల్పనని వాటిని నమ్మి పోసపోవద్దని పేర్కొన్నారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులని అభివృద్ధికి పట్టం కట్టాలని కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రచారంలో భాగంగా ఎన్డీకి చెందిన 25కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## ఒక నామినేషన్ దాఖలు

*తిరుమలగిరి 06 (ప్రభాతవార్త)*

తుంగతుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సోమవారం నాడు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇటికాల చిరంజీవి నామినేషన్ దాఖలు చేశారు. గతంలో రెండు నామినేషన్ దాఖలు కాగా సోమవారం నాటికి మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటి వరకు అందకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

# సిఎం సభకు పనులు ప్రారంభం

**30వేల మందితో జరగనున్న ప్రజా ఆశీర్వాదసభ**

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ దమ్మపేట పట్టణానికి ఈ నెల 13 వతేదీన ప్రజా ఆశీర్వాధ సభకు హాజరుకానున్నారు. ఈ నేపధ్యంలోనే పట్టణంలో బహిరంగ సభా ఏర్పాట్లను స్ధానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పర్యవేక్షణలో నియోజకవర్గ ఇంచార్జి ఉప్పల వెంకటరమణ పరిశీలించారు. మొత్తం 10ఎకరాల ప్రాంగణంలో ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు స్ధానిక బిఆర్ఎస్ పార్టీ



కార్యదర్శి దొడ్డా రమేష్, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కోపరేటివ్ చూర్మన్ రావు జోగిబాబు లు తో చర్చించారు. ఈ సభకు నియోజకవర్గంలోని ఐదు మండాలలనుండి భారీగా జనసమీకరణ చేయాలని పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ఇప్పటికే సమాచారం



అందించారు. మొత్తంగా 30 వేల మందితో సభా ప్రాంగణంలో ప్రజా ఆశీర్వాధ సభను విజయవంతం చేయాలని దృడసంకల్పంతో ఉన్నట్లు కార్యకర్తలు పట్టదలతో ఉన్నారు. కాగా పార్కింగ్, హెలీఫ్యాడ్, సభా వేధిక ,తదితర అంశాలగురించి కూలకుషంగా చర్చలు కొనసాగాయి. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దారా యుగంధర్, వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, కోటగిరి పుల్లయ్య బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ,యార్లగడ్డబాబు, జిన్నా, తదితరులు ఉన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

ప్రియుడితో కలిసి భర్తను భార్య చంపిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. అయితే సదరు వ్యక్తి మృతిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినప్పటికి పోలీస్‌లు దర్యాప్తులో నిజాలను నిగ్గు తేల్చాలు. ఈ మేరకు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామానికి చెందిన కొమరం వెంకటేశ్వరరావు, కొమరం సత్యవతిలు భార్య భర్తలు. అయితే మండలంలోని గోపన్నగూడెం



గ్రామానికి చెందిన గొంది లక్ష్మణరావుతో సత్యవతి వివాహేతర సంబంధం ఏర్పరచుకోగా వారికి భర్త వెంకటేశ్వరరావు అడ్డం వస్తున్నాడని తెలిసి అతన్ని ఎలా అయిన చంపాలని నిర్ణయించు కున్నారు. ఈ క్రమంలో వెంకటేశ్వరరావు ద్విచక్రవాహనంపై తన కూతురును ఈనెల 2వ తేదీన గ్రాడాలలో గల అమ్మమ్మ ఇంటివద్ద దింపి తిరిగి వస్తుండగా పక్కాప్లాన్ ప్రకారం ఉన్న సత్యవతి, లక్ష్మణరావులు మార్గమధ్యలో దారి కాచి అడ్డగించి రోడ్డుపక్కన పొదల్లోకి లాక్కెళ్లి కొడవలితో, రాయితో దాడి చేసి చంపారు.ఈ మరణాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. కాగా మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ దర్యాప్తులో అనుమానితులుగా ఉన్న భార్య సత్యవతిని విచారణ చేయగా జరిగిన విషయాన్ని బయటపెట్టింది. దీంతో ముద్దాయిలను అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు. అదే విధంగా హత్యకు వినియోగించిన కొడవలి, రాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ తరపున మెచ్చా రెండో నామినేషన్ దాఖలు

**నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్**

**పేటలో మొత్తం 5 నామినేషన్‌లు దాఖలు**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిత్వానికి గాను స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అదికారి కార్యాలయంలో సోమవారం ఐదు నామినేషన్‌లు దాఖలు కాబడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తన 2 నామినేషన్ పత్రమును వారిని బలపరిచిన వ్యక్తి అయిన మాదల సతీష్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్



అదికారి రాంబాబుకు సమర్పించారు.

అదే విధంగా కల్లూరి కిషోర్ స్వతంత్ర్య అభ్యర్థిగా, ఆంగోతు కృష్ణ స్వతంత్ర్య అభ్యర్థిగా, కుంజా నాగమణి స్వతంత్ర్య అభ్యర్థిగా, కంగాల కల్లయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్



పత్రాలను ఆర్ఓకు అందజేశారు. దీంతో సోమవారం బిఆర్ఎస్ తరపున 1, ఇండిపెండెంట్ అభ్యర్థులు నలుగు నామినేషన్‌లు వేయడం జరిగింది.







# ఆదుకోవడమే తప్ప దండుకోవడం మాకు తెలియదు

**మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

రామన్నపేట, నవంబరు6 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడమే తప్ప డబ్బులు దండుకోవడం మా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు తెలియదని మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

నకిరెకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ స్దానికంగా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కే.సీ.ఆర్, కే.టీ.ఆర్ లాంటి వారినే మూడుచెరువుల నీళ్ళు తాగించిన దృశ్యం మునుగోడు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ గమనించారని, మునుగోడులో తనశాసనసభ అభ్యర్దిత్వాన్ని రద్దు చేసుకుని ఎన్నికలకు వెళితే వెంటనే మునుగోడు ప్రాంతానికి 500కోట్ల రూపాయల నిధులు కెటాయించారని తెలిపారు. 100మంది ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారగణం అంతా కలిసి పనిచేస్తే కేవలం వారికి దక్కిన మెజార్టీ 10వేల ఓట్లు మాత్రమేనని, ఒక్క ఓటుకు మాత్రమే అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించే శక్తి ఉంటుందని ప్రస్తుతం నకిరెకల్ ప్రజలు ఓటు విలువను చూపించాలని కోరారు. నమ్మకద్రోహం చేసి కోమటిరెడ్డి బ్రదర్స్‌ను మోసం చేసి కేసీఆర్ నుండి డబ్బులను తీసుకుని టీఆరెస్‌లో చేరి పార్టీ నాయకులను వదిలివెల్మిన చిరుమర్తిని ఈ ఎన్నికల్లో ఓడించాలని, కే.సీ.ఆర్ లక్షా మప్పైవేల కోట్లను ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే ప్రస్తుతం అది కూలిపోయిందని, ప్రజల సొమ్మును నీళ్ళపాలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని వివరించారు.

అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్ది వేముల వీరేశం మాట్లాడుతూ 20సంవత్సరాల పాటు చిరుమర్తి లింగయ్యను కార్యకర్త నుండి 2సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు వారిపై విమర్శలు చేయడం తగదని, వారిని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్మేసిట్లేనని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాల గురించి ఆలోచించే వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని, ప్రతీ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పున్న లక్ష్మీజగన్‌మోహన్, గంగుల రాజిరెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి, గోదాసు శిరీషపృధ్వీరాజ్, ఎం.డి రెహాన్, మాదూరి జ్యోతి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, జెల్లా వెంకటేశం,పూస బాలకిషన్, జమీరుద్దీన్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రచార రథం రాకతో కార్యకర్తలు సందడి



దమ్మపేట రూరల్,నవంబర్6 ప్రభాతవార్త :

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయాలు వాడీ వేడిగా కనిపించడం సర్వసాధారణం ఐనప్పటికీ అధికార బిఆర్ఎస్ పార్టీ తన అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటించి, బిఫారమ్ అందించి దాదాపుగా నెల రోజులు కావస్తుంది. కానీ ప్రతిపక్ష పార్టీగా చెప్పుకోబడుచున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం తన పార్టీ అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేస్తున్న విషయం అటు పార్టీ వర్గాల్లోనూ, అభిమాన ఓటర్లలోనూ, కార్యకర్తలలోనూ అలజడి సృష్టిస్తుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయం ఎదుట ఒక కాంగ్రెస్ ప్రచార రథం సోమవారం ఉదయం నుండి ప్రత్యక్షం కావడంతో కాంగ్రెస్ అభిమానుల్లో సందడి రేకెత్తింది.ఒక సమయంలో కాంగ్రెస్ యువనాయకులు బాంబులతో కూడా సందడి చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ఎవరికి దక్కుంతుందో అనే అంశాలు ఇప్పటివరకు చర్చలు జరిగినమాట వాస్తవం. ఐతే ఒక్కసారిగా ప్రత్యక్షమైన ప్రచార రథం పై అసెంబ్లీ అభ్యర్థి జారె ఆదినారాయణ అని ఉండి, ఫ్లెక్సీలు తో కూడిన వాహనం ప్రచారానికి సిద్దంగా ఉండటంతో జారె అభిమానుల్లో ఉత్సామం రెట్టింపు అయ్యింది. నామినేషన్లు ఈ నెల 3 వతేదీనుండి 10 వతేదీ వరకు గడువు ఉండటంతో ఇప్పటివరకు అభ్యర్థిని నిర్నయించలేదని నిరుత్సాహంతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి జారే అని ప్రచార రథం కనిపించడంతో ఉత్కంఠకు ముగింపు పలికినట్లైందని కార్యకర్తలు సంబరాలుజరుపుకుంటున్న పరిస్థితి నెలకొంది.

## బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోండి




అన్నపురెడ్డిపల్లి, నవంబరు 06, ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకుని బాద్యతగా ఓటు హక్కునువినియోగించుకోవాలని నియోజకవర్గ స్వీప్ డెడికేట్ తహశీల్దార్ ( చంద్రుగొండ తహశీల్దార్ ) సాదియా సుల్తానాకోరారు. భారత ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోలర్ పార్టిసిపేషన్(స్వీప్) ప్రోగ్రాంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల్లోని పదవ తరగతి, ఇంటర్ విద్యార్ధులకుఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు ద్వారానే సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని, డబ్బు, మద్యం, బహుమతులకు ఆకర్షితులు కాకుండా ఓటర్లు అందరూ చైతన్యవంతులై మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని, విద్యార్ధులు ఇంట్లోని తల్లిదండ్రులకు,ప్రజలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించి పోలింగ్ శాతాన్ని పెంచి, సరైన నాయకుడిని ఎన్నుకునేలాచూడాలన్నారు. అనంతరం విద్యార్ధులచే ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ షబ్నా, గురుకులాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చూసి ఓటేయండి

**కారేపల్లి,నవంబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ అమలు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను చూసి ఓటర్లు ఓటు వేయాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌కు ఓటేస్తే సీఎం కేసీఆర్‌కు వేసినట్లేనని ఎంపీపీ మాళోత్ శకుంతలా కిషోర్, గాదెపాడు సర్పంచ్ కేళోత్ స్వప్నసూర్యకుమార్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని గాదెపాడులో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఎన్నికల మెనిఫెస్టో ప్రకారం సీఎం కేసీఆర్ తెలంగాణ



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకొని కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూడాలని, అందుకు ఓటర్లు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచులు మాళోత్ కిషోర్, కుమార్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గాదెపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు నానబాల మల్లయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, నాయకులు అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, దాచేపల్లి కృష్ణారెడ్డి, గడిపర్తి వీరన్న, నన్నెబోయిన వెంకన్న, మీడియా కో ఆర్డినేటర్ భూక్యా రామ్‌కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితురాలిను ఆదుకోరూ....

**పుట్టుకతోనే తల సేమియా వ్యాధి**
**20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలి...**
**ఇప్పటికే రూ. లక్షలు ఖర్చు**
**ఆదుకోవాలని దాతలకు**
**తల్లిదండ్రుల వినతి**

**కారేపల్లి,నవంబర్ 6, ప్రభాతవార్త :** జన్మతహ తల సేమియా వ్యాధితో బాధపడే ఓ అమ్మాయికి 20రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి గత 18సంవత్సరాల నుండి ఆ పేద తల్లిదండ్రులు అమ్మాయికి రక్తం కోసం రూ. లక్షలు ఖర్చు చేశారు. ఇక తమ వల్ల కాదని దాతల కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... కారేపల్లి మండలం పోలంపల్లి గ్రామ పంచాయితీ మోకాళ్ళ గుంపుకు చెందిన ధారావత్ జామ్లాదేవి దంపతులకు ఇద్దరు



కుమార్తెలు ఉన్నారు. అందులో ఇంటర్ వరకు చదివిన పెద్ద కుమార్తె సాయిప్రవళిక (18)కు పుట్టుకతోనే తల సేమియా వ్యాధి ఉంది. చిన్న కుమార్తె దుర్గాభవాని గ్రామంలోని పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. అయితే బీద కుటుంబానికి చెందిన తాము తమపెద్దకుమార్తెకు 20రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి రావడంతో, ఖమ్మం ఆస్పత్రికి వెలుతూ ఇప్పటివరకు రూ. లక్షలు ఖర్చు చేశామని దీనంగా తెలిపారు. కూలి నాలి చేస్తూ ఇప్పటివరకు ఏలాగోలా నెట్టుకొచ్చిన తమకు ఇక అమ్మాయికి రక్తం ఎక్కించే స్తోమత లేదని, అందుకోసం దాతల కోసం ఎదురు చూస్తూన్నామని జామ్లా దేవి దంపతులు తెలిపారు. ఆర్థికంగా తమను ఆదుకోవాలనే దాతలు 6305330841 అనే తమ నెంబర్‌కు ఫోన్ పే చేసి తమ పెద్దకుమార్తె ప్రాణాలను రక్షించాలని ఆ దంపతులు దాతలను వేడుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి సభా స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు





**వైరా,నవంబర్06,ప్రభాతవార్త:** వైరాలో ఈ నెల21వ తారీఖున బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని పార్టీ నాయకులు పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మీటింగ్‌కు వైరా, కొణిజర్ల మండలం మధ్యలో ఉన్న అయ్యప్ప దేవాలయం ప్రక్కన ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని సోమవారం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి మాట్లాడుతూ ఈ నెల21వ తారీఖున అభ్యర్థి మదన్‌లాల్ విజాయిన్ని కాంక్షిసూనత నిర్వహించే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు మండలంలోని సర్పంచ్‌లు, పట్టణ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలతో తరలిరావాలని ముఖ్యమంత్రి నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రొక్లెయిన్‌తో సభా స్థలాన్ని చదును చేశారు. సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో దిశా జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ భరోసా పథకాలతో బిఆర్ఎస్ గెలుపు: మాదినేని సునీత

**వైరా,నవంబర్06,ప్రభాతవార్త:** కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పేర్కొన్నారు. 5వ వార్డు రెండో విడత ఇంటింటి ప్రచారం బూత్ కమిటీ సభ్యులతో కలిసి వార్డు నందు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన కెసిఆర్ భరోసా పథకాలు జనంలోకి వెళ్లాయని అన్నారు. 30వ తారీఖున ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు ఖాయమని సునీత తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పార్టీ మరల అధికారంలోకి రావడం హ్యాట్రిక్‌తో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ప్రచారంలో బూత్ కమిటీ సభ్యులు ఏలూరి నర్సింహారావు, గోపాలకృష్ణారెడ్డి,



అనుమోలు సైదులు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాణిక్యారంలో జోరుగా ఉపాధి హామీ పనులు



**కారేపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాణిక్యారంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద సర్పంచ్ భూక్యా రంగారావు, పంచాయితీ కార్యదర్శి దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణిల ఆద్వర్యంలో ఉపాధి హామీ పనులు సోమవారం జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... రోడ్లకు ఇరువైపున చెట్లను నాటి, వాటి సంరక్షణకు గాను మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేశారు. మాణిక్యారం పంచాయితీలో సీఎం మానసపుత్రిక ఆయన హరితహారంలో ఇప్పటివరకు గ్రామ పంచాయితీ పరిధి అంతటా అనేక మొక్కలు నాటి, వాటికి గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీరందిస్తూ సంరక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేట్ భూక్యా లక్ష్మణ్, 3వ వార్డు మెంబర్ పోతర్ల నాగయ్య, ఉపాధి హామీ కూలీలు భూక్యా పూల్‌సింగ్, నాగరాజు, కోటి, బదిలీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చూసి ఓటేయండి

**కారేపల్లి,నవంబర్ 6, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్దిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటేయాలని మాణిక్యారం ఉప సర్పంచ్ భూక్యా చాందిని ఓటర్లకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మాణిక్యారంలో సోమవారం వీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్ల బీఆర్ఎస్ పార్టీ అదికారంలోకి వచ్చాక ఎంతో అభివృద్ధి చెందిందని కితాభిచ్చారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం 2కళ్ళుగా జనరంజక పాలన కొనసాగిస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ హాయాంలో ఎన్నో నిధులు రప్పించడంతో వైరా నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ అధిష్టానం ప్రకటించిన బానోత్ మదన్‌లాల్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పురోహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కారేపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారేపల్లి నివాసి గుండు రామచంద్ర మూర్తి అర్చకులు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధ్యత కుటుంబానికి లంబాడ పరిరక్షణ సంస్కృతి సమితి సంఘం ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మేము అండగా ఉంటామని భరోసా కల్పించి 5,016లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కేలోతు రాములు నాయక్, కారేపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ చరణ్, లకావత్ హేమ్లానాయక్, బానోతు శంకర్, అజ్మీర చందర్, మాలోతు దేవ్‌సింగ్, జరుపల కిషోర్, మాలోతు శ్రీనివాసరావు, ప్రసాద్, చమన్‌లాల్, నరేష్ తదితర బంజారా సోదరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేందుకు అంతరాష్ట్ర అధికారులు సహకరించండి

## -సరిహద్దుల చెక్‌పోస్టులలో నిఘా పెంచండి -అంతర్రాష్ట్ర అధికారుల సమావేశంలో కలెక్టర్, సీపీలు






సత్తుపల్లి, నవంబర్ 06, (ప్రభాతవార్త): ఈనెల 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గ సరిహద్దులలోని ఆంధ్రా ప్రాంతాలకు చెందినటువంటి పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని సరిహద్దుల్లోని అన్ని శాఖల అధికారులను ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ కోరారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి ఖమ్మంజిల్లా మరియు ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలైన ఏలూరు మరియు ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎ క్సైజ్, ఇతర శాఖల అధికారులతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఏ లూరు, ఎన్టీఆర్ జిల్లాలు సరిహద్దులో ఉండటం వల్ల ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం అక్రమంగా సరిహద్దులను దాటి వచ్చే అవకాశాలున్న దృష్ట్యా ఎన్నికలు స్వేచ్ఛంగా నిర్వహించడానికి ఈ చెక్ పోస్టుల వద్ద అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో ఎయిర్ హౌస్‌లు, గోడౌన్‌లు, ఫంక్షన్ హాళ్లలో తనిఖీలు చేపట్టి నిల్వలపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత బ్యాంకు లావాదేవీలు, మరియు ఒక ఖాతా నుండి ఒకే రోజు 10 కంటే ఎక్కువ ఖాతాలు యూపిఐ ద్వారా నగదు బదిలీ అయితే బల్కు మొత్తంలో నగదు డ్రా పై పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లా సరిహద్దులోని అంతర్‌రాష్ట్రంలోని మద్యం, డబ్బు నియంత్రణ కోసం జిల్లాకు 266 కి. మీటర్లు మధ్య ఉన్న ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా సరిహద్దు ఉందని ఖమ్మం సీపీ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. 12 మేజర్ రహదారులపై చెక్ పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఉంచాలని , పోలింగ్‌కు రెండు రోజుల ముందు సరిహద్దు గ్రామాలలో పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, సరిహద్దు రాష్ట్రాల అధికారులు ఒకరి కాంటాక్టు నెంబర్లు ఒకరికి ఇచ్చి పుచ్చుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులకు సూచించారు. కొత్తగూడెం జిల్లా సరిహద్దుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు, ఎఎస్ఆర్, ఛత్తీష్‌ఘడ్‌లోని సుకుమా జిల్లాల సరిహద్దులున్నాయని, మద్యం రవాణాపై గట్టి నిఘా పె ట్టాలని, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులో 24 గంటలు నిఘా ముమ్మరం చేశామని, చెక్ పోస్టులలో తనిఖీల డాటా సీరియస్‌గా చేపట్టాలని కొత్తగూడెం ఎస్పీ వినిత్,, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దులలో తెలంగాణతో ఉన్న 239 కి. మీటర్ల సరిహద్దుల్లో 12 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, 9 సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి 800 మంది వ్యక్తులను బైండోవర్ చేశామని ఎన్టీఆర్ జిల్లా డిసిపి అజిత అన్నారు. ఈ సమావేశంలో ఏలూరు జాయింట్ కలెక్టర్ పి. లావణ్య, ఖమ్మం జిల్లా అధనపు కలెక్టర్ మధుసుధన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక సింగ్, అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు, ఏలూరు అడిషనల్ ఎస్పీ మిద్దె భాస్కర్‌రావు, సూర్యచంద్రావు, నూజివీడు సబ్ కలెక్టర్ అదర్స్, కల్లూరు ఏసీపీ రామానుజం, ఇంటిలిజెన్సీ ఏసీపీ గణేష్, ఎక్సైజ్ మరియు ఇన్ కమ్ టాక్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## టేబుల్ టెన్నీస్‌లో బాల భారతి విద్యార్థికి 34వ జాతీయ ర్యాంక్



తల్లాడ, నవంబర్ 06, (ప్రభాతవార్త): స్థానిక బాల భారతి విద్యాలయం ఐదో తరగతి విద్యార్థి ఈలప్రోలు హరి టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో 34వ ర్యాంక్‌ను సాధించాడు. చిన్నతనం నుండి టేబుల్ టెన్నీస్ పట్ల ఆశక్తి కలిగి ఉండటంతో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, తల్లిదండ్రుల ప్రోత్సాహంలో టేబుల్ టెన్నిస్‌లో రాణించి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిపెట్టడం పట్ల మండల ఎంఈఓ దామోదర్ ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, పీఈటి మూర్తి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

### - ఎన్నికలు పండుగ వాతావరణంలో జరుపుకోండి
### - జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్



తల్లాడ, నవంబర్ 06, (ప్రభాతవార్త): ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా షామియానా, కుర్చీలు, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అధికారులను కోరారు. తల్లాడలో సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గతంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకెళితే తాలు ఉందనే నెపంతో రెండు కేజీలు కోత విధించే వారని, ప్రస్తుతం ధాన్యంలో తూర్పార పట్టడం కోసం మిషన్లను ఏర్పాటు చేయటం జరిగిందని, రైతులు కూడా ధాన్యంలో తాలు లేకుండా చేసుకుంటే మిల్లర్లకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. గన్నీ సంచులను కూడా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిల్వ చేసుకోవాలని ఆదేశించారు.

### పండుగ వాతావరణంలా ఎన్నికలు జరుపుకోండి....



ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రలోభాలకు, మద్యంకు బానిస కావద్దని పండుగ వాతావరణంలా ఎన్నికలు జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎన్నికలపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే అక్రమాలకు పాల్పడుతున్న వారి పట్ల సి విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 80 నిమిషాల్లో అధికారులు వస్తారని, 20 నిమిషాల్లో కేసు నమోదు చేస్తారని, ఫిర్యాదు చేసిన వారి పేర్లు బయటకు రావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మల్లికార్జున్ నాయక్, ఏడిఏ వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల, డిసిఓ కుమారి, డిఎస్ఓ శ్రీలత, తహశీల్దార్ బి. రవికుమార్, ఏఓ యండి. తాజుద్దీన్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, డిఆర్‌డిఓ విద్యా చందన, ఏపిఎం శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిటి రామచంద్రరావు, సీఓఓ కె. నాగబాబు, ఏఈఓ గురుమూర్తి, మేడి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9న అండర్ -13 జిల్లా స్థాయి చెస్ పోటీలు

సత్తుపల్లి, నవంబర్ 06, (ప్రభాతవార్త): ఈనెల 9వ తేదీన సత్తుపల్లి మండలం, బి. గంగారం సాయి స్ఫూర్తి డీఏవి స్కూల్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ వికింగ్స్ అకాఢమి ఆధ్వర్యంలో అండర్ -13 జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా స్థాయి సెక్రటరీ వనమా వాసు, ఎస్‌కె. రఫీ లు సోమవారం పత్రికలకు తెలిపారు. ఈ పోటీలు 9వ తేదీ ఉదయం 9. గంటలకు ప్రారంభవుతాయని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు 2010 జనవరి తరువాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఈ క్రీడలలో గెలిచిన వారు ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు హైదరాబాదులో రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో జిల్లా తరుపు ప్రాతినిధ్యం వహిస్తారని వారు తెలిపారు.ఈ క్రీడలలో పాల్గొనే వారు సొంత చెస్ బోర్డు, చెస్ పీసెస్‌తో పాల్గొనాలని వారు తెలిపారు. వివరాలకు 8978171448 నెంబర్‌ను సంప్రదించాలని టోర్నమెంట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ నాయకురాలిని పరామర్శించిన కొండూరు



సత్తుపల్లి, నవంబర్ 06, (ప్రభాతవార్త): సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు బుక్కా కృష్ణవేణి ఇటీవల ప్రమాదానికి గురై కాలుకు ప్యాక్చర్ అవడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, స త్తుపల్లి కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ సోమవారం నియోజకవర్గ పరిధిలోని విఎం బంజర్ గ్రామంలోని ఆమె స్వగృహానికి వెళ్లి కృష్ణవేణిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును ఆమెను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న బుక్కా కృష్ణవేణి ఎన్నికల సమయంలో యాక్సిడెంట్‌కు గురికావడం చాలా బాధగా ఉందని, త్వరగా ఆమె కోలుకోవాలని సుధాకర్ ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వంగా దామోదర్, చలమాల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి రవీంధర్‌రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, చెక్కిలాల వంశీ, మిద్దె కిరణ్, వంశీ, ధరావత్ నాగరాజు, కంభంపాటి కాంతారావు, ప్రసాద్ యాదవ్, భానోత్ నర్సింహారావు, జి. సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో సండ్ర ఎన్నికల విస్తృత ప్రచారం



కల్లూరు, నవంబర్ 06, (ప్రభాతవార్త): కల్లూరు మేజర్ పంచాయితీలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాప్ టూ షాప్ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ కేసీఆర్ ప్రభుత్వంలో మేజర్ పంచాయితీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, తనను ఆశీర్వదించాలని కోరుతూ నూతన ప్రభుత్వ కొలువు తీరగానే చేసే కార్యక్రమాలను కరపత్రం రూపంలో షాప్ షాప్‌కు మండల, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి వివరించారు.

## గర్భిణీలకు పోషకాహార కిట్ అందజేత



కల్లూరు, నవంబర్ 06, (ప్రభాతవార్త): కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే పోషకాహార కిట్లను సోమవారం వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ పోషకాహార కిట్‌లో గర్భిణీ స్త్రీలకు పోషకాలు అందించే ప్రొటీన్ పౌడర్, ఖర్జూరం, పల్లి చిక్కి, ఐరన్ సిరప్, నెయ్యి తదితర పదార్ధాలు ఉంటాయని, గర్భిణీ స్త్రీలు, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రేవతి, పీహెచ్ఎన్. స్వర్ణలత, హెల్త్ సూపర్‌వైజర్లు విజయశ్రీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# కందాళ గెలుపును ఎవ్వరు ఆపలేరు: నామ

**నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):**
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి విజయాన్ని ఎవ్వరు ఆపలేరని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ కందాళ ఉపేందరరెడ్డి ఈ ప్రాంతం వాడేనని, ఇక్కడే పుట్టిండు, ఇక్కడే ఎమ్మెల్యే అయ్యిండు, పాలేరు గడ్డ అంటే కందాళ ఉపేందరరెడ్డికి ఎంతో అభిమానమని ఆయన చెప్పారు. సొంత గడ్డ, సొంత ప్రజలు అనుకున్న వ్యక్తి కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన అన్నారు. కందాళ ఉపేందరరెడ్డి తాను సంపాదించిన దాంట్లో తన పిల్లలకు ఎలా పంచి పెట్టారో పాలేరు ప్రజలకు కూడా అంతే పంచి పెట్టారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ మారిన కొంతమంది వ్యక్తులు అసెంబ్లీ గేట్లు కూడా తాకనీయమని మాట్లాడుతున్నారంటే



ప్రజలను అవమానించి నట్లేనని ఆయన చెప్పారు. ప్రజలను చులకనగా చేసి మాట్లాడే వారికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మంగాపురంతండా



సర్పంచ్ భూక్యా సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, ఎస్‌కె. హుస్సేన్, యాతాకుల భాస్కర్, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహారావు, నల్లాని మల్లిఖార్జునరావు, కుండా శ్రీనివాసరావు, సామినేని వాసు, లింగం యలమంద, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కందాళ కుటుంబం-కందాళ సతీమణి, కుమార్తెల ప్రచారం



**ఖమ్మం రూరల్, (ప్రభాతవార్త)**
బిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా పంచాయతీ పరిధిలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈయన సతీమణి విజయమ్మ, కుమార్తెలు, దీపిక, దీప్తి ఇంటింటికి తిరుగుతూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి కందాళను గెలిపించాలని కోరారు.





కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.





# పార్టీలకు అతీతంగా పని చేశా ఆశీర్వదించండి

**పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ**

**ఖమ్మం రూరల్/ కూసుమంచి, (ప్రభాతవార్త)**
తాను పార్టీలకు అతీతంగా పని చేశానని, అలాగే ప్రజలంతా పార్టీలకు అతీతంగా తనను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





కోరారు. కూసుమంచి మండలం మల్లేపల్లిలో కందాళ ఉపేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మీకు మాటలు చెప్పే వాళ్ల కావాలా పని చేసే తాను కావాలా అని ప్రశ్నించారు. మాటలు చెప్పమంటే నేన ఇక నుంచి మాటలే చెప్తా, కాని అది కరెక్ట్ కాదని, జనానికి ఏం కావాలో తనకు తెలుసునని అన్నారు. ఉపేందర్ రెడ్డి ఎలాంటి వాడో మీ అందరూ ఒకసారి ఆలోచించాలన్నారు.

కాంగ్రెస్ వారు కూడా తనకు ఓటు వేయాలని, ఎవరికి ఏం కావాలన్నా కుల, మతాలకు అతీతంగా తాను పని చేశానని కందాళ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవరనగ ఎన్నిక సమన్వయ కర్తలు మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బిఆర్ఎస్



నాయకులు తాళ్లూరి జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

## గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన 12 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

**ఖమ్మం రూరల్/ కూసుమంచి, నవంబర్ 06, (ప్రభాతవార్త)**
బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు, స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయ సహకారాలకు ఆకర్షితులై గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పరకాల వెంకన్న, మట్టే లింగయ్య, నాగయ్య, జిల్లా వెంకన్న, చెరుకుపల్లి వెంకటయ్య తో పాటుగా 12 కుటుంబాలు కూసుమంచి బిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం కందాళ



సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




## కందాళ సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



**నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):**
రాయగూడెం గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు సోమవారం జక్కేపల్లి గ్రామం వద్ద ఎన్నికల పర్యటనలో ఉన్న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఆయన గులాబి కండువాలను కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పతానపు అమరయ్య, గాలం వీరబాబు, బోయిన రేణుకారావు, యడపల్లి నాగేశ్వరరావు, చేబ్రోలు తిరుపతిరావు, కొండేటి నర్సింహా, తీగ వెంకటేష్, గోపి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తొలిమెట్లు ఎంతో ఉపయోగం



**నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):**
విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ వలన విద్యార్థినీ, విద్యార్థులకు చదవటం, రాయటం వంటి విషయ పరిజ్ఞానంను పెంచుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్. మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. కవిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలు లేమి....అధిక ఉష్ణోగ్రతతో
## పత్తి రైతులకు ఆది నుంచి అన్ని నష్టాలే....

**కామేపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):**



వర్షాలు లేమి.... అధిక ఉష్ణోగ్రతతో పత్తి రైతులకు ఆది నుంచి కామేపల్లి మండలంలో అన్ని నష్టాలే. ఈ ఏడాది మండలంలో పత్తి రైతులకు మొదట నుంచి కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు వర్షాలు సరిగా లేకపోవడం మరోవైపు అధిక ఉష్ణోగ్రత తదితర కారణాలు ఒకదాని వెంట ఒకటి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. కాస్తో కూస్తో చేతికొచ్చిన పత్తిని అమ్ముకుందామంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 7,020లు బహిరంగ మార్కెట్ ధరకన్నా తక్కువగానే ఉంది. దిగుబడి తగ్గిపోయిన నేపథ్యంలో ధర పెరగాల్సి ఉండగా వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారు.

# కార్తీక మాసంలో భద్రాద్రి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు

**-డిశంబర్ 1వ తేదీన శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం**

**-డిశంబర్ 9వ తేదీన గోదావరి నదీ హారతి**

**-వివరాలు వెల్లడించిన దేవస్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి**



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పూజలకు సంబంధించిన వివరాలను దేవస్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 17వ తేదీన వృశ్చిక సంక్రమణము + శుక్రవారం సందర్భంగా సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి చుట్టుసేవ నిర్వహించబడునని, పవళింపు జరగదని వెల్లడించారు. 23వ తేదీన సర్వ ఏకాదశి సందర్భంగా శ్రీతిరుమంగై ఆళ్వారుల తిరునక్షత్రోత్సవములు ప్రారంభమవుతాయని, రాత్రి తిరువీధి సేవ జరుగునని అన్నారు. పవళింపు జరగదని తెలియజేశారు. అదేవిధంగా 23వ తేదీ నుండి ఐదు రోజులు రాత్రి సమయంలో విశేష సేవాకాలం, విశేష భోగం (ఏదైనా మధుర పదార్థం) స్వామి వారికి నివేదన జరుగునని తెలిపారు. ఈ నెల 24వ తేదీన క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా సాయంత్రం జగన్మోహిని అలంకారం, అమృతి ప్రసాద వినియోగం, రాత్రి తిరువీధి సేవ, చుట్టుసేవ జరుగునని, శుక్రవారం కావడంతో సాయంత్రం జరిగే సంధ్యాహారతి కార్యక్రమం జగన్మోహిని అలంకారం నేపథ్యంలో జరుపబడదని వెల్లడించారు. ఈ నెల 26వ తేదీన చతుర్దశి, ఆదివారంను పురస్కరిం చుకుని సాయంత్రం ఉత్సవాంకురారోపణం జరుగునని, రాత్రి పవళింపు లేదని తెలిపారు. 27వ తేదీన పూర్ణిమ, సోమవారం సందర్భంగా శ్రీ తిరుమంగై ఆళ్వారుల తిరునక్షత్రమును పురస్కరించుకుని ఉదయం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులకు, తిరుమంగైఆళ్వారుకు స్నపన తిరుమంజనము( పంచవింశతి 25 కలశముల స్నపనము) ధాత్రీ నారాయణ క్షీరాభిషేకం, రాత్రి పూర్ణాహుతి, కృత్తికాదీపోత్సవం, చొక్కాసుర దహనం, తిరువీధి సేవ, విశేష భోగ నివేదన, శాత్తుమొఱై, తీర్థ ప్రసాద వినియోగం జరుగునని, పవళింపు సేవ జరగదని తెలిపారు. 28వ తేదీన శ్రీతిరుపాణాళ్వారు తిరునక్షత్రమును పురస్కరించుకుని ఉదయం ఆళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రి ఆళ్వారుకు చుట్టుసేవ, విశేష భోగం నివేదన, తీర్థ ప్రసాద వినియోగం జరుగునని తెలిపారు. డిశంబర్ 01వ తేదీ పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని ఉదయం శ్రీస్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం, రాత్రి తిరువీధి సేవ, చుట్టుసేవ, సాయంత్రం సంధ్యాహారతి నిర్వహించబడునని తెలియజేశారు. 02వ తేదీ పుష్యమి నక్షత్రం ఉదయం పట్టాభిషేకం, 08వ తేదీన సర్వ ఏకాదశి + శుక్రవారంను పురస్కరించుకుని మధ్యాహ్నం లక్ష కుంకుమార్చన, విశేష భోగ నివేదన, సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి తిరువీధి సేవ, చుట్టుసేవ జరుగునని, పవళింపు సేవ జరగదని వెల్లడించారు. 9వ తేదీ ద్వాదశి + చిత్త నక్షత్రంను పురస్కరించుకుని ఉదయం సుదర్శన హోమం, రాత్రి చుట్టుసేవ, గోదావరి నదీ హారతి జరుగునని వెల్లడించారు. 12వ తేదీ అమావాస్య సందర్భంగా రాత్రి చుట్టుసేవ, పవళింపు లేదని తెలిపారు. నవంబర్ 27వ తేదీ నుండి కృత్తికాదీపోత్సవం కారణంగా నిత్య కళ్యాణాలు జరుపబడవని భక్తులు గమనించాల్సిందిగా తెలియజేశారు. డిశంబర్ 28వ తేదీన శ్రీరామ పునర్వసు దీక్షా విరమణ జరుగుతుందని, అదేవిదంగా శ్రీస్వామి వారికి వెండి రథ సేవ, 29వ తేదీన పట్టాభిషేకం జరుగుతుందని వెల్లడించారు.

# తనిఖీల్లో పట్టుబడిన నగదులో రూ.2.15 కోట్లు విడుదల

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
తనిఖీల్లో పట్టుబడిన 109 కేసులకు సంబంధించి రెండు కోట్ల 45 లక్షల 76 వేల రూపాయల్లో రూ.2 కోట్ల 15 లక్షల 62 వేల 860 రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఇప్పటి వరకు రూ.2.15 కోట్ల నగదును విడుదల చేశామని, ఇందుకు సంబంధించిన వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఈ నగదును విడుదల చేసిందని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని పట్టుకున్న సమయంలో ఇచ్చిన రసీదు, తగిన ఆధారాల్లో ఐడీవోసీ కార్యాయలంలోని గ్రీవెన్స్ కమిటీకి ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల్లో అక్రమాలపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు, డబ్బులు ఆశ చూపడం, మద్యం సరఫరా చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రవరనతన నియమావళికి విరుద్ధంగా ప్రచారం చేసినా ఫోటోలు, వీడియోలు తీసి ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సీ విజిల్ 1050 కంట్రోల్ రమూలకు వచ్చిన ఫిర్యాదులను జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. ఓటర్లకు ఓటు ప్రాముఖ్యతను వివరించేందుకు స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

# పినపాకలో రెండు నామినేషన్లు

**-ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**





**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 6 :**
అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కీలక ఘట్టం ఊపందుకుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది. పినపాక నియోజకవర్గంలో సోమవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇద్దరు స్వతంత్ర్య అభ్యర్థులుగా పాల్వంచ దుర్గ, వాసం మంగయ్యలు నామినేషన్ పత్రాలు మణుగూరు తహసీల్దార్ కారానయలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు అందజేశారు. ఈ నెల 10 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పినపాక నియోజవర్గం మణుగూరు కేంద్రంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్లకు ఇందుకు సంబంధించి వివరాలు తెలుసుకు నేందుకు అభ్యర్థులకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సంప్రదించవచ్చు అని తెలిపారు. కొందరూ మంచి రోజు మూహుర్తాలు చూసుకోగా, మరికొందరూ పేరు బలం, సెంటిమెంట్ అంశాలు పరిగణలోకి తీసుకుని నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఇప్పటి వరకు పినపాక నియోజకవర్గంలో ముగ్గురు అభ్యర్థులు నామి నేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.



## ఆశీర్వాద సభను ప్రజలు ఆశీర్వదించారు

**-ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సోమవారం ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు ఆశీర్వదించారు. నూతన కలెక్టరేట్ వద్ద జరిగిన సభకు భూమి ఈనినట్లుగా జనం వచ్చారని, ఆదివారం కూడా ప్రజలంతా గంటలో బారికేడ్లను నెట్టుకుని వచ్చారని, సీఎం కేసీఆర్ మాట్లాడినంత సేపు ప్రజలు అందరి నుండి అనూహ్యమైన స్పందన వచ్చిందని, ఖమ్మం ప్రజలంతా ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్‌కి ఏమీ కాకూడదని కోరుకున్నారని, ఈ ఎన్నికల్లో సైతం ఖమ్మం ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటారని, ఆయన కొద్దిసేపు మాత్రమే మాట్లాడినా ప్రజలకు అవసరమైన విషయాలు మాట్లాడారు అని, సీఎం కేసీఆర్ కరటక దమనకులు అని మాట్టాడారని, నక్క బుద్ధులు కలిగిన ఇద్దరి వ్యక్తులు అనే సంబోదించారని తెలిపారు. గత ఎన్నికల్లో 9 మంది అభ్యర్థులు ఓడిపోవడానికి కారణం ఈ ఇద్దరు దమనకులే అని, నా మీద చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటైనా నిరూపిస్తే, నా ఆస్థి మొత్తం ఖమ్మం ప్రజలకు రాసిస్తా, మీకు ఆ దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. ఒక ఎన్నికల్లో గెలవడం కోసం ఈ స్థాయికి దిగజారాలా, పదవి కోసం విచక్షణ కోల్పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం బాధాకరం అని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్షా అని అన్నారు. నేను చేసిన అభివృద్ధిని ఆయన చేసినట్లు చెప్పడం ఎలాం ఉందంటే మందికి పుట్టిన బిడ్డను నాకు పుట్టారని చెప్పుకోవడంలా ఉందని విమర్శించారు. ఇప్పటివరకు జరిగిన అన్ని సభల్లో ఆదివారం జరిగన సభ హైలైట్ అవుతుందన్నారు. అనంతరం ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ సభ నిర్వహిస్తే రెండు సభలు విజయవంతం అయ్యాయని, కేసీఆర్ వెళ్లిన ప్రతి సభలో ప్రజల నుండి స్పందన బ్రహ్మాండంగా వస్తుందని, గత 10 సంవత్సరాల్లో మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పోటీ చేస్తున్న మా అభ్యర్థులందరినీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించండి అని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న రాజకీయాల గురించి సీఎం కేసీఆర్ క్లియర్‌గా చెప్పారని, ఎన్నికలు వచ్చాయంటే అన్ని పార్టీల వారు వస్తుంటారని, ఒకవేళ గెలిస్తే తిరిగి ఖమ్మం వైపు కూడా చూడరని, అస్సలు వారి చరిత్ర ఏంటి అని ప్రజలు గమనించాలని, వాళ్ళు 60 ఏళ్ల అధికారంలో ఉండి ఖమ్మం జిల్లకు ఏమీ చేశారు అని ఆలోచించి ఓటు వేయాలని, కేవలం రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప ప్రజలపై ఎలాంటి ప్రేమ లేదని, కారు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించండని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల ఎన్నికల సమన్వయ కర్త ఆర్‌జేసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జహీర్ అలీ, ఖమర్, తాజ్ ఉద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఆకుల మూర్తి, దోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

## ప్రణాళికే ప్రగతికి సోపానం: ఏఎస్పీ

**భద్రాచలం ప్రభాతవార్త:**



ప్రణాళికే ప్రగతికి సోపానం అని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాలులో ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ప్రెసిడెంట్, డైరెక్టర్ ఇంటూరి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మినీ ఇంపాక్ట్ కార్యక్రమానికి ఏఎస్పీ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, క్రమశిక్షణతో కష్టపడి, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తెలుసుకోవడం, చదవడం, రాయడం, ఇతరులతో చదువుకున్న విషయాలను చర్చించడం ఇది నిరంతరం చేస్తూ ఉంటే జీవితకాలం గుర్తుంటాయన్నారు. ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్పీకర్ శ్రీనివాస్ సోన్, శ్యామ్రాధ్, నరేంద్ర, నళిని, రాముకమల్, మారోజు రమేష్, అంజయ్య, సునీల్‌కుమార్ గాజుల, పెనుమాండ్ల శ్రీనివాసు, విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, లక్ష్యసాధన, సమయపాలన, పబ్లిక్ స్పీకింగ్, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా, అనే అంశాలపై చక్కటి ఉదాహరణలతో వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కూడా తెలిపారు.